నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ప్రకాశం
మార్కాపురం
బాపట్ల
సోమవారం 9 ఫిబ్రవరి 2026
పేజీలు 8



## జాతీయ రహదారి
# పనుల్లో రాజీవద్దు

**చెన్నై కోల్‌కతా జాతీయ రహదారి పనుల ఆకస్మిక తనిఖీలో మంత్రి బీసీ జనార్ధన్‌రెడ్డి**

సూర్యప్రతినిధి, ఒంగోలు

చెన్నై- కోల్‌కతా జాతీయ రహదారి (ఎన్ హెచ్-16 ) అభివృద్ధి పనులను ఆర్‌అండ్ బి శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రకాశం జిల్లా శాంతినగర్ వద్ద కొనసాగుతున్న రహదారి విస్తరణ, అభివృద్ధి పనులను మంత్రి నేరుగా పర్యవేక్షించారు. ఈ సందర్భంగా జాతీయ రహదారిపై గుంతను తవ్వించి నిర్మాణ నాణ్యతను స్వయంగా పరిశీలించారు. రహదారి నిర్మాణంలో ఉపయోగించిన పదార్థాలు, లేయర్ల బలం, ప్రమాణాలపై అధికారులను ప్రశ్నించారు. ప్రజలకు మెరుగైన, సురక్షిత రహదారులు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని, నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేకుండా పనిచేయాలని అధికారులకు కఠిన ఆదేశాలు జారీ చేశారు.రహదారుల పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరిస్తూ, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి సూచించారు.

## పాకల తీరానికి
# బీచ్ ఫెస్టివల్ శోభ



రాష్ట్ర పర్యాటక మ్యాప్‌లో పాకల బీచ్‌ను స్టార్ డెస్టినేషన్‌గా నిలబెట్టే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. రాష్ట్రంలోని వంద ప్రముఖ పర్యాటక బీచ్‌లలో ఒకటిగా పాకల బీచ్‌ను అభివృద్ధి చేసిన ప్రభుత్వం, ఈనెల 14, 15 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించనున్న పాకల బీచ్ ఫెస్టివల్ కార్యక్రమం పర్యాటక రంగానికి కొత్త ఊపు ఇవ్వనుంది. ఆదివారం ఉదయం మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి, జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, మారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీలతో కలసి ఏవీని విడుదల చేసిన అనంతరం బీచ్‌లో పారిశుద్ధ్య పనుల్లో స్వయంగా పాల్గొన్నారు.



6 లో...

- రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక బీచ్‌ల్లో ఒకటిగా అభివృద్ధి
- 14, 15 తేదీల్లో రెండు రోజుల పాటు బీచ్ ఫెస్టివల్
- బీచ్ ఫెస్టివల్‌తో టూరిజం రేసులో పాకల
- ఫెస్టివల్ ఏర్పాట్లలో ఏవీ విడుదల, బీచ్‌లో పారిశుద్ధ్య పనుల్లో మంత్రి, కలెక్టర్
- రాష్ట్ర పర్యాటకానికి పవర్ హబ్ పాకల బీచ్
- సాంస్కృతిక కార్యక్రమాలు, ఫుడ్ స్టాల్స్, స్థానిక కళాకారుల ప్రదర్శనలతో రెండు రోజులు పండుగ కళ









# సేవా హృదయం.. ఎమ్మెల్యే ఉగ్ర తత్వం

8 లో...

**జన్మదిన వేడుకలోనూ ప్రజలే ప్రథమం - సేవా కార్యక్రమాలుగా మార్చిన ఉగ్ర**

**ఆర్భాటాలకు దూరంగా ప్రజలతో పుట్టినరోజు వేడుకలు**

# విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు


**తల్లిదండ్రులు పిల్లలను తప్పకుండా బడికి పంపించాలి**

**త్రోవగుంట జడ్పీ పాఠశాల విద్యార్థులకు సైకిళ్ళు పంపిణీ చేసిన ఎమ్మెల్యే దామచర్ల**

ఒంగోలు, మేజర్‌న్యూస్: విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యం, తల్లిదండ్రులు తప్పని సరిగా పిల్లలను బడికి పంపాలని ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్




సూచించారు. అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఒంగోలు పరిధిలోని త్రోవగుంట, ముక్తినూతలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థులకు ఎమ్మెల్యే సైకిళ్లు పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సారథ్యంలో ప్రభుత్వ విద్యా రంగంలో పెను మార్పులు వచ్చాయన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థానాల్లో ఉండాలని ఆకాంక్షించారు. తల్లిదండ్రులు తమ పిల్లల్ని బాగా చూసుకుంటే వాళ్ళు పెద్దవారు అయిన తర్వాత మిమ్మల్ని బాగా చూసుకుంటారని దామచర్ల ఉద్బోధించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కామేపల్లి శ్రీనివాసరావు, అసిస్ట్ స్వచ్ఛంద సంస్థ అసోసియేట్ డైరెక్టర్ విష్ణుప్రియ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకట్రావు, విద్యా కమిటి చైర్మెన్ తోటకూరి చిరంజీవి, గ్రామ టీడీపి నాయకులు పాల్గొన్నారు.



సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం | MARKAPURAM మార్కాపురం | BAPATLA బాపట్ల



## మంచినీటి సౌకర్యార్థం ఆర్వో ప్లాంట్ ఏర్పాటు

చెరుకుపల్లి, అమృతలూరు, మేజర్‌న్యూస్: భక్తులకు మంచినీటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు మంచినీటి ప్లాంట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ చైర్మన్ పావులూరి రమేష్ అన్నారు.అమృతలూరు మండలం గోవాడ గ్రామంలో వేంచేసి యున్న శ్రీ బాల కోటేశ్వర స్వామి వారి దేవస్థానం ప్రాంగణంలో మహాశివరాత్రి సందర్భంగా భక్తుల సౌకర్యార్థం ఘంటా నిర్మలమ్మ దంపతులు ఒక లక్ష రూపాయలు, తెనాలి వాస్తువులు కుమార్ పంప్స్ సంస్థ అధినేత సుబ్రహ్మణ్యం 70 వేల రూపాయలు తో నూతనంగా నిర్మించిన ఆర్ఓ ప్లాంట్ ను ఆదివారం ప్రారంభించారు. ఈ



సందర్భంగా చైర్మన్ రమేష్ మాట్లాడుతూ గంటకు 200 లీటర్ల మంచినీటిని అందించే సామర్థ్యం గల ఈ ప్లాంట్ ను ఏర్పాటుచేయుటకు దాతలు ముందుకు రావడం చాలా సంతోషం అని ఆయన అన్నారు. అలాగే లాజిస్టిక్ సపోర్ట్ ను కూడా వారు అందించారు. ఈ కార్యక్రమంలో దాతలు, ఆలయ ధర్మకర్తల మండల సభ్యులు, అధికారులు, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

## నేడు ఇంకొల్లుకు ఆర్‌డిఓ రాక



ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఇంకొల్లు తహశీల్దారు కార్యాలయంలో జరిగే రెవెన్యూ క్లినిక్ (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమానికి చీరాల రెవెన్యూ డివిజనల్ అధికారి కె.చంద్రశేఖర్ నాయుడు రానున్నట్లు తహశీల్దారు ఏ.వి.ఎస్. శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రెవెన్యూ సమస్యలు ఉన్న ఇంకొల్లు మండల పరిధిలోని ప్రజలు సోమవారం నిర్వహించే రెవెన్యూ క్లినిక్ కార్యక్రమానికి హాజరై అర్జీలు ఇచ్చి సమస్యలను విన్నవించుకోవాలని తహశీల్దారు కోరారు.



## దగ్గుబాటి హితేష్‌బాబు జన్మదిన వేడుకలు

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: దగ్గుబాటి వెంకటేశ్వరరావు తనయుడు దగ్గుబాటి హితేష్ బాబు జన్మదిన వేడుకలు ఇంకొల్లులో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ బోడాల శ్యామ్ సుందర్, మురళి, ఎండ్లూరి ప్రసాద్, తానికొండ ఎలియాజర్, చుండి రామూ, కరి చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి లడ్డూలో తప్పుడు ఆరోపణలు తగదు: మదన్



రేపల్లె, మేజర్‌న్యూస్: తిరుమల లడ్డూకు వాడే నెయ్యిలో జంతువుల కొవ్వు, గొడ్డు మాంసం కొవ్వు, పందికొవ్వు కలిసిందంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తప్పుడు ఆరోపణ చేస్తూ భక్తుల మనోభావాలు దెబ్బతీస్తున్నారని వైయస్సార్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి యార్లగడ్డ మదన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం తిరుమల లడ్డు విషయంలో చేసిన ఆరోపణలు తప్పని, సీబిఐ, సిట్ ఛార్జీషీట్ ద్వారా వెల్లడైందని ప్రజలకు క్షమాపణ చెప్పాల్సిన పరిస్థితుల్లో, దాన్ని మరింతగా డైవర్ట్ చేయడానికి కొత్త కొత్త ఆరోపణలు చేస్తూ, వక్రీకరిస్తూ చంద్రబాబు ఎదురుదాడి చేస్తున్నారన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు పవన్ కళ్యాణ్ ఆ కలియుగ దేవుణ్ణి క్షమాపణ కోరి ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కలియుగ దేవునితో పెట్టుకుంటే తీవ్ర అనర్థాలు ఎదురవుతాయని ఈ విషయాన్ని కూటమి ప్రభుత్వ నాయకులు గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.

# శ్రీ మడియాళేశ్వర స్వామి 6వ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణం లోని కొంగలవీడు రోడ్డు వెలసిన మడియాళేశ్వర స్వామి 6వ వార్షికోత్సవం సందర్భంగా రజక సంఘం కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కమిటీ సభ్యులు మేళ తాళాలతో సాగర స్వాగతం పలికారు. వారు ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి ఆశీర్వాదం పొందారు. అనంతరం రజక సంఘం కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని శాలువా పూల మాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో అంబవరం శ్రీనివాస్ రెడ్డి, కొత్తపల్లి శ్రీను పట్టణ అధ్యక్షుడు షేక్ షెహన్ షావలి, పాలుగుళ్ళ చిన్న శ్రీనివాస్ రెడ్డి, గుడి అధ్యక్షుడు చలి జాముల కాదరయ్య, సంఘ అధ్యక్షుడు పాలకవీటి బాల చెన్నయ్య, బిల్లా రమేష్, తురిమెళ్ళ సురేష్, వేములపాటి చంటి, వేములపాటి చెన్నయ్య( పిఎపి ) చిలకల రమణ, బోయిలపల్లి కిషోర్, ఈశ్వరయ్య తదితరులు వార్షికోత్సవంలో పాల్గొని స్వామి వారి ఆశీర్వాదం పొందారు.

## రథోత్సవ బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన సిఐ



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తర్లుపాడులో నిర్వహించనున్న శ్రీరుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాల స్వామి రథోత్సవ వేడుకల సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై పొదిలి సీఐ రాజేష్ కుమార్ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి సమీక్ష సమావేశంనిర్వహించారు. ఈ సందర్భంగా రథోత్సవం శాంతియుతంగా, సజావుగా జరిగేందుకు అవసరమైన బందోబస్తు చర్యలు చేపట్టాలని ఎస్సై బి.బ్రహ్మానాయుడు, పోలీసు సిబ్బందికి ఆదేశించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, గుంపుల నియంత్రణ చర్యలు పటిష్టంగాఅమలుచేయాలని సూచించారు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులతో సమావేశం నిర్వహించి, ఆలయ పరిసరాల్లో భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు సహకారం అందించాలని కోరారు. అత్యవసర పరిస్థితులను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. రథోత్సవ భద్రతా ఏర్పాట్ల కోసం మొత్తం 97మంది పోలీస్ సిబ్బందిని బందోబస్తుకు నియమించనున్నట్లు వెల్లడించారు.



## రిసెప్షన్‌లో ఎమ్మెల్యే ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని పొదలకొండపల్లి గ్రామంలో కాల్వ మహేశ్వరరావు సోదరుడు కుమార్తె రిసెప్షన్ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, క్రిష్ణ కిశోర్ రెడ్డి పాల్గొని వధూవరులు చి.సౌమ్య, దొరత్‌లను ఆశీర్వదించారు. గిద్దలూరు మండల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు ఆశీర్వదించారు.

## తిరుమల పవిత్రను దెబ్బతీసిన వైసిపి ప్రభుత్వం



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: హిందువులకు అత్యంత పవిత్ర పుణ్యస్థలం తిరుమల తిరుపతి దేవస్థాన పవిత్రను వైసిపి ప్రభుత్వం అప్రతిష్ట పాలు చేసింది అని యూనిట్ ఇంచార్జ్ ఈ ఊరి దుర్గాప్రసాద్ అన్నారు. కామినేని వారి పాలెం లో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడు తూ తిరుమల పవిత్రను దెబ్బతీయటమే వైసిపి నాయకులు లక్ష్యం కోట్లాది హిందువుల మనోభావాలను దెబ్బతీసింది గత వైసిపి ప్రభుత్వం. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైసీపీ నాయకులు డబ్బు కోసం ఎంత నీచానికైనా ఎలాంటి అపరాధన కైనా తెగిస్తారు తిరుపతి లడ్డు విషయంలో తేలింది అని ఆయన అన్నారు. గత ఐదు సంవత్సరాల పాలనలో నెయ్యి లేకుండా కృత్రిమ రసాయనాలతో లడ్డూలు తయారుచేసి ప్రపంచవ్యాప్తంగా ఉన్న కోట్లాది భక్తుల మనోభావాలను దెబ్బతీసి వైసిపి నాయకులు ఘోర పాపాన్ని మూట కట్టుకున్నారని ఆయన ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో ఆరుంబాక గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ బొర్రు శ్రీనివాసరావు, నీటి సంఘాల డైరెక్టర్ బోలగాని సాంబశివరావు, కాటూరి అంకరాజు, ఈఊరి కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.



## విన్నకోటకు ఆహ్వాన పత్రిక అందజేత

బాపట్ల, మేజర్‌న్యూస్: ఈనెల 27న హనుమత్ సీత లక్ష్మణ సమేత శ్రీరామచంద్ర స్వామి వారి ప్రతిష్ట మహోత్సవానికి బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సీనియర్ నాయకులు విన్నకోట సురేష్, తూర్పు సత్రం చైర్మన్ గుంటుపల్లి తులసి కుమారిని ఆహ్వాన పత్రిక అందించి వారిని ఆహ్వానించిన తోట వారి పాలెం గ్రామ కమిటీ సభ్యు లు. కార్యక్రమంలో గ్రామస్తులు జనసేన నాయకులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి ఆదివారం ఉదయం నియోజకవర్గంలో ఆనారోగ్యంతో బాధపడుతున్న 22 మందికీ 15వ విడతగా మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి, చెక్కులను అందచేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడు తూ ఆనారోగ్యంతో బాధపడే వారికి ముఖ్య మంత్రి సహాయనిధి అనేది ఒక ఆపన్న హస్తం అని, పేదలకు నాణ్యమైన వైద్యం అందించటమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, ప్రస్తుతం పట్టణాల్లోని కార్పొరేట్ హాస్పిటల్‌లో పేదవారు నాణ్యమైన వైద్యం పొందవచ్చునని, వారికీ అయిన ఖర్చును ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా పొందవచ్చు నన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతీ హామీని నెరవేరుస్తుందని రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయ మన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షు లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత మెగా వైద్య శిబిరం

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడులో సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన మెగా వైద్య శిబిరంలో 170 మంది రోగులకు వివిధ పరీక్షలు, చికిత్సలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్టు ఫౌండర్ పాతూరి సంపత్, చైర్మన్ శనగల వెంకటరమణ పర్యవేక్షణలో ఫౌండర్ తండ్రి గోవిందయ్య జ్ఞాపకార్థం ఈ మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఒంగోలు శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, విజయవాడ స్వర హార్ట్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఒంగోలు హెచ్.సి.జి ఎమ్మె న్సార్ క్యాన్సర్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో జరిగిన మెగా వైద్య శిబిరాన్ని సంతనూతలపాడు సేవా సంకల్ప్ చారిట బుల్ ట్రస్ట్ పర్యవేక్షించారు. పేద విద్యార్థులకు విద్య నిమిత్తం ఆర్థిక సహాయాన్ని ట్రస్ట్ ఆధ్వర్యంలో దేశ విదేశాల నుండి దాతల సహకారంతో అందిస్తున్నారు. ఈ కార్యక్రమంలో సేవా సంకల్ప్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శనగల వెంకట రమణ, ట్రస్ట్ వైస్ చైర్మన్ పావులూరి నారాయణ స్వామి చౌదరి, జాయింట్ సెక్రెటరీ కంకణంపాటి వెంకటేశ్వర్లు, ట్రస్ట్ సభ్యులు ఎస్.మల్లారెడ్డి, కొప్పోలు శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులుగా రాజ్‌కుమార్



కనిగిరి, మేజర్‌న్యూస్: ఏపిటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులుగా కనిగిరి మండలానికి చెందిన పి.రాజ్ కుమార్ ఎంపిక కావడం పట్ల ఏపిటిఎఫ్ ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, జిల్లా కార్యదర్శి జి.రామక్రిష్ణ హర్షం వ్యక్తం చేశారు. పి.రాజ్ కుమార్ ఏపిటిఎఫ్ నాయకులుగా అనేక సంవత్సరాలుగా పనిచేస్తూ ఉపాధ్యాయులకు మంచి సర్వీసు ఇస్తూ జోన్‌లో ఉద్యమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, జోన్‌లో సంఘం అభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని వారు తెలియజేశారు. వీరి ఎంపిక పట్ల జోన్‌లోని ఆరు మండలాల ఏపిటిఎఫ్ నాయకులు రాజ్ కుమార్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.



## మహిమాన్వితం చాలీసా పారాయణం

### చిన్మయ మిషన్ ప్రబోధకులు పవిత్ర చైతన్య

ఒంగోలుకల్చరల్, మేజర్‌న్యూస్: తులసీ దాసు రచించిన హనుమాన్ చాలీసా చాలా ప్రభావితం మహిమాన్వితం అయినదని భక్తుల పాలిట కల్ప తరువు వంటిదని శని దోషాలను సైతం నివారించ గలిగే శక్తి హనుమాన్ చాలీసా పారాయణకు ఉన్నదని చిన్మయ మిషన్ ప్రబోధకులు పవిత్ర చైతన్య పేర్కొన్నారు. ఆదివారం ఒంగోలు కొండమీద శ్రీ గిరి వెంకటేశ్వర స్వామి దేవస్థానం చిన్మయ మిషన్ సంయుక్త నిర్వహణలో శ్రీగిరిగోక్షేత్ర భవన్‌లో ఏర్పాటైన శ్రీగిరి బాలవిహార్ శిక్షణా తరగతులలో పవిత్ర చైతన్య పాల్గొని విద్యార్థులకు నిత్య జీవితంలో ఉపకరించే కొన్ని విషయాల గురించి తెలియ చెప్పారు. ప్రతి ఒక్కరూ హనుమాన్ చాలీసాను తప్పక నేర్చుకోవాలని ఆంజనేయ స్వామి అనుగ్రహానికి పాత్రులు కావాలని కోరారు. అంత్యాక్షరి పోటీలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి బాల విహార్ శిక్షణా తరగతులను పర్యవేక్షించారు. విద్యార్థులకు శ్రీవారి ప్రసాదాలను అందజేశారు.

## ప్రకాశం బాలోత్సవంలో 'స్పందన' విద్యార్థుల హవా



రాచర్ల, మేజర్‌న్యూస్:ఒంగోలులో నిర్వహించిన ప్రకాశం బాలోత్సవం తృతీయ పిల్లల పండుగ కార్యక్రమంలో స్పందన విద్యాసంస్థల విద్యార్థులు అద్భుత ప్రతిభను ప్రదర్శించి ఘన విజయం సాధించారు. కేవలం అకడమిక్ విభాగానికి చెందిన 29 పోటీల్లో మాత్రమే పాల్గొన్న స్పందన విద్యార్థులు, ఏకంగా 18 బహుమతులు సాధించి చరిత్ర సృష్టించారు. ఈ విజయంతో జిల్లాలోనే అత్యధిక అవార్డులు సాధించిన విద్యాసంస్థగా స్పందన విద్యాసంస్థలు నిలిచాయి. సాధించిన 20 వార్డులలో 9 ప్రథమ అవార్డులు, 4 ద్వితీయ అవార్డులు, 7 తృతీయ అవార్డులను కైవసం చేసుకున్నారు. ఈఅద్భుత విజయంతో ప్రకాశం జిల్లా పశ్చిమప్రాంతానికి స్పందన విద్యార్థులు వన్నె తెచ్చారు. విద్యార్థుల ప్రతిభ, ఉపాధ్యాయుల కృషి, యాజమాన్య మార్గదర్శకత్వానికి ఈ ఫలితాలు నిదర్శనంగా నిలిచాయని సంస్థడైరెక్టర్ పేర్లసుధీర్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.

## సమ్మె వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ఉలవపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ఉలవపాడులో సిఐటియు ఆధ్వర్యంలో సమ్మెగోడ పత్రికను ఆదివారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కుమార్ మాట్లాడుతూ కేంద్రప్రభుత్వం అవలంభిస్తున్న కార్మికవ్యతిరేక విధానాలను నిరసిస్తూ కార్మిక వర్గం హక్కులను హరించే 4 లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని కార్మికులు కనీస వేతనాలు చెల్లించాలని కార్మికులను సంక్షేమ బోర్డు ఏర్పాటుచేసి ఆదుకోవాలని తెలిపారు. ఈనెల 12వ తేదీన స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద జరిగే సమ్మెను విజయవంతం చేయాలని ఆయన కోరారు.



# శ్రీ త్రిపురాంబక్షేత్రంలో మేళతాళాలతో చీర సారె

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్:మార్కాపురం జిల్లాలోని మణిహారమైన శ్రీ త్రిపురాంబ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారి క్షేత్రానికి మహాశివరాత్రి మహోత్సవాల ముందుగా అమ్మవారికి మేళ తాళాలతో పసుపు కుంకుమలతో శివనామ స్మరణతో కోలాటములు వేసుకుంటూ చీర సారే కార్యక్రమాన్ని పెద్దఎత్తున ఒంగోలు ఎర్రగొండపాలెం పట్టణాలకు చెందిన మహిళలు ఆదివారం చీర సారే కార్యక్రమం నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రమైన ఎర్రగొండపాలెం శ్రీ భ్రమరాంబ సేవా సమితి వారు విశ్వహిందూ పరిషత్తు జాతీయ కార్యదర్శి ఎక్కలి రాఘవులు, దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు ఇమ్మడిశెట్టి వెంకట సుబ్బారావుల ఆధ్వర్యంలో ఒంగోలు వారు సంయుక్తంగా ఆదివారం పెద్ద ఎత్తున అమ్మవారికి చీర సారె కార్యక్రమాన్ని అమ్మవారి విగ్రహాన్ని తలపై పెట్టుకుని సాంప్రదాయబద్ధంగా మేళతాళాలతో ఓం నమశ్శివాయ అంటూ వైభవంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్న సందర్భంగా దేవస్థానం కార్యనిర్మాణాధికారి అనిల్ కుమార్ ఆలయ ప్రధాన అర్చకులు ధూపాటి విశ్వం నారాయణశర్మలు మహిళలందరికీ సాదరంగా స్వాగతం పలికారు. మార్కాపురం జిల్లా ఏర్పడిన తర్వాత ప్రథమంగా ఈ కార్యక్రమాన్ని త్రిపురాంతకేశ్వర స్వామి వారి క్షేత్రంలో మహాశివరాత్రి మహోత్సవాలకు ముందుగా



నిర్వహించడం ఎంతో చెప్పుకోదగిన విశేషం రానున్న రోజుల్లో ఇలాంటి కార్యక్రమాలు వైభవంగా నిర్వహించాలని దేవస్థానం కార్యనిర్వహణాధికారి అనిల్ కుమార్ ఆలయ ప్రధాన అర్చకులు నారాయణ శర్మలు ఆనందోత్సాహాలతో వారి అభిప్రాయాన్ని వెల్లడించారు కొండపైన జరిగిన కార్యక్రమానంతరం శ్రీమద్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారి క్షేత్రంలో కూడా ఇదేవిధంగా చీర సారె కార్యక్రమాన్ని కనుల పండుగగా అంగరంగ వైభవంగా నిర్వహించారు అమ్మవారి ఆలయ ప్రధాన అర్చకులు ధూపాటి ప్రసాద్ శర్మ ఈ కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు.

# మండల సర్వసభ్య సమావేశం

### సమస్యల పరిష్కారమే లక్ష్యంగా సమీక్ష






తర్లుపాడు, మేజర్,న్యూస్: మండల కేంద్రంలోని ప్రజాపరిషత్ కార్యాలయ ఆవరణలో శనివారం మండల సర్వసభ్య సమావేశం అత్యంత ఉత్సాహంగా జరిగింది. మండల పరిషత్ అభివృద్ధిఅధికారి (వీూణూ) ఒంగోలు అన్నమ్మ, మండల పరిషత్ అధ్యక్షురాలు సూరెడ్డి భూలక్ష్మి సంయుక్త అధ్యక్షతనఈసమావేశంనిర్వహించారు. మండలంలోని అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై తమ పరిధిలోని సమస్యలను, అభివృద్ధి పనులను సభ దృష్టికి తీసుకువచ్చారు. శాఖల వారీగా సమగ్ర సమీక్ష సమావేశం ప్రారంభంలో మండలంలోని విద్య, వైద్యం, వ్యవసాయం, విద్యుత్, రెవెన్యూ శాఖలపై అధికారులు సమీక్ష నిర్వహించారు. గ్రామాల వారీగా పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఎంపీపీసూరెడ్డిభూలక్ష్మి, అధికారులను ఆదేశించారు. ప్రజా సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా చూడాలని ఎంపీడీఓ అన్నమ్మ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కేతగుడిపి సర్పంచ్ ఆగ్రహం, అంగన్‌వాడీ భవనంపై నిరసన సమావేశంలో కేతగుడిపి సర్పంచ్ దూదేకుల పెద్ద మస్తాన్, మాట్లాడిన మాటలు అందరి దృష్టిని ఆకర్షించాయి. తన పంచాయతీలో ఎదుర్కొంటున్న సమస్యలపై ఆయన తీవ్రఅసహనం వ్యక్తం చేశారు.స్థలం కొరత కేతగుడిపిలో అంగన్‌వాడీ పాఠశాల భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని గతంలో అనేక సమావేశాల్లో విన్నవించుకున్నా ఫలితం శూన్యం" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. దుస్థితిలో పాఠశాల ప్రస్తుతం ఉన్న అంగన్‌వాడీ కేంద్రం ఆవరణ అంతా పిచ్చి చెట్లు, ముళ్ల పొదలతో నిండిపోయిందని,అపరిశుభ్రంగా తయారైందని ఆయన అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. చిన్నారులు ఉండే చోటఇలాంటి పరిస్థితులు ఉండటం తగదని, ఇప్పటికైనా అధికారులు స్పందించి భవననిర్మాణానికి చర్యలుతీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.



## ఇంటర్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

ఒంగోలు, మేజర్‌న్యూస్:1980-82 విద్యా సంవత్సరంలో కనిగిరి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం అత్యంత వైభవంగా నిర్వహించారు. జూనియర్ కళాశాల ఆవరణలో ఆదివారం ఈ కార్యక్రమం ఉత్సాహపూరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమ నిర్వహణకు పూర్వ విద్యార్థులు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, సుందర్ రాజా, కెవిఎన్ రాజు, పివిఎన్ మురళీధర్, అబ్దుల్ ఖాదర్, బివి నారాయణ, వసంత, భారతి, జయరామిరెడ్డి, గోపి కిషోర్, కొప్పోలు ప్రభాకర్ వి.భక్తవత్సలంలు అసోసియేట్‌గా ఏర్పడి కార్యక్రమాన్ని విజయవంతం అయ్యేందుకు శక్తివంచన లేకుండా కృషి చేశారు. ఈ కార్యక్రమం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైంది.అనంతరం వారిని సన్మానించారు. ఓబయ్య, జాకబ్‌లు వారు పూర్వ విద్యార్థులందరికీ తమ జీవిత అనుభవాలను వివరించారు. ఈ కార్యక్రమం సందర్భంగా పలువురు పూర్వ విద్యార్థులు కళాశాల అభివృద్ధికి తమ ఆర్థిక సహాయాన్ని ప్రకటించారు. భవిష్యత్తులోనూ తమ సహాయం కొనసాగుతుందని వారు ప్రకటించారు.

## జిల్లా అపుస్మా తొలి ప్రధాన కార్యదర్శిగా సుధీర్‌కుమార్‌రెడ్డి ఏకగ్రీవ ఎన్నిక



రాచర్ల, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా కేంద్రంనందు నిర్వహించిన ఆంధ్ర ప్రదేశ్ ప్రైవేట్ స్కూల్స్ అసోషియేషన్ (అపుస్మా) నూతన జిల్లా కమిటీ ఎన్నికలో ప్రధాన కార్యదర్శిగా రాచర్ల మండల కేంద్రంలో ఉన్న స్పందన హై స్కూల్ మేనేజింగ్ డైరెక్టర్ పేర్ల. సుధీర్ కుమార్ రెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అపుస్మా రాష్ట్ర అధ్యక్షులు కె.తులసి విష్ణు ప్రసాద్ మరియు జోనల్ అధ్యక్షులు ఎ.వి.సుబ్బారావు తెలిపారు. నూతనంగా ఎన్నికైన ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వంతో సమన్వయం చేసుకుంటూ అపుస్మా సంస్థ బలోపేతానికి, సభ్యుల ఐక్యతకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం, మార్కాపురం నియోజకవర్గాలలోని 60 మందికి పైగా కరస్పాండెంట్లు పాల్గొన్నారు.

# 13న పాకలలో వైఎస్ షర్మిలరెడ్డి 'రచ్చబండ': శ్రీపతి ప్రకాశం

### పోస్టర్ ఆవిష్కరణ, రచ్చ ప్రదేశం పరిశీలన

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: ఈనెల 13వ తేదీన ఏపి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డి పాకలలో రచ్చబండ కార్యక్రమం నేపథ్యంలో కొండేపి ఇన్‌చార్జ్ శ్రీపతి సతీష్ నేతృత్వంలో ఏర్పాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయి. శుక్రవారం ఉదయం 11 గంటలకు పాకల మేజర్ పంచాయతీలో అంబేద్కర్ నగర్ జరుపుతామని సతీష్ వెల్లడించారు. సింగరాయకొండ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.కె రసూల్ కార్యాలయంలో పిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీపతి ప్రకాశం జాతీయ ఉపాధి హామీ పరిరక్షణ యాత్ర పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీపతి ప్రకాశం మాట్లాడుతూ పనికి ఆహార పథకం తెచ్చింది కాంగ్రెస్ పార్టీ అని కూలీలకు పని కల్పించే హక్కు కాస్త ఈ బిజెపి ప్రభుత్వం బానిసత్వంగా మార్చిందన్నారు. ఇది మంచి పద్ధతి కాదు అని తెలిపారు.





కార్యక్రమ పరిశీలకులు పీసీసీ ప్రధాన కార్యదర్శి తాడికొండ వెంకటేశ్వరరావు షర్మిలమ్మ చేపట్టిన యాత్రను విజయవంతం చేయాలని నాయకులు కార్యకర్తలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఈదా సుధాకర్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎస్కే సైదా, ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ మన్నం ప్రసన్న రాజు డిసిసి ఉపాధ్యక్షులు కాకర్లపూడి వేణు మార్కాపురం మైనార్టీ సెల్ చైర్మన్ మహబూబ్ వలి, యువజన కాంగ్రెస్ నాయకులు రాజేష్, సోమరాజు, వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం నాయకులు పాకల గ్రామంలోని రచ్చబండ జరిగే కార్యక్రమం ఏర్పాట్లను పరివేక్షించారు.

# యువతకు జెసిఐ సేవలందించాలి: ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

ఒంగోలు కల్చరల్, మేజర్‌న్యూస్: జూనియర్ ఛాంబర్ ఒంగోలు 51 వ కార్యవర్గ సమావేశం ఒంగోలు ఎన్‌టిఆర్ కళాక్షేత్రంలో ఆదివారం ఉదయం వైభవంగా జరిగింది. మాంటిస్సోరి స్కూల్ డైరెక్టర్ శబరీనాథ్ నాయర్ నూతన అధ్యక్షునిగా, కార్యదర్శిగా వీర బ్రహ్మం జనసేవ శ్రీనివాస్ కోశాధికారిగా, వీరి చేత జేసీ మాజీ జాతీయ అధ్యక్షుడు రామకృష్ణ ప్రమాణ స్వీకారం చేయించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే జనార్దన్ మాట్లాడుతూ నూతన అధ్యక్షుడికి దొరికిన ఈ అవకాశం చక్కగా వినియోగించుకొని తనదైన ముద్ర గుర్తుండిపోయే




విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని ఒంగోలు నగర యువతకు నాణ్యమైన వ్యక్తి వికాస శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని అందుకు రవిప్రియ మాల్ వద్ద ఉన్న ట్రైనింగ్ భవనములో శిక్షణ ఈ కార్యక్రమాల నిర్వహించాలని ఆయన తెలిపారు. నూతన అధ్యక్షునిగా ఎన్నికయిన శబరీనాథ్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి, జాతీయ స్థాయి కార్పొరేట్ ట్రైనర్స్ ద్వారా అనేక శిక్షణా తరగతులు నిర్వహిస్తానని ఒంగోలు జేసీస్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకు వస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ జాతీయ ఉపాధ్యక్షుడు బోడా కిరణ్, పూర్వ జోన్ అధ్యక్షులు రాహుల్, మాజీ మునిసిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాస్, మాంటిస్సోరి ప్రకాష్ సరస్వతి రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా వేణుగోపాలస్వామి గరుడ వాహన సేవ

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తర్లుపాడు గ్రామంలో వెలసిన శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు ఆలయ ఈఓ ఈదుల చెన్నకేశవ రెడ్డి, ఆలయ అనువంశిక ధర్మకర్త జావ్వాజి విజయభాస్కరరావు, వారి పర్యవేక్షణలో అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా స్వామి వారు గరుడవాహనంపై భక్తులకు దర్శనమి చ్చారు. మంగళవాయిద్యాలు, భక్తజన సందోహం నడుమ గరుడ సేవ కనుల



పండువగా సాగింది. ప్రత్యేక పూజలు అలంకరణ ఆలయ అర్చకులు కారంపూడి రమణ చార్యులు స్వామివారికి శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కూనపులి రమణయ్యశర్మ స్వామి వారిని అత్యంత రమణీయంగా అలంకరించారు. గరుడ వాహనంపై ఉన్న స్వామివారి దివ్య మంగళ స్వరూపాన్ని చూసి భక్తులు పులకించిపోయారు. ఉభయదాతల సేవలు ఈ ఏడాది గరుడ వాహన సేవకు ఉభయదాతలుగా స్వర్గీయ జవ్వాజి పిచ్చయ్య కుమారులు – జవ్వాజి సత్యనారాయణ, జవాజి వెంకటేశ్వర్లు, జవాజి జనార్దన్, వ్యవహరించారు. వారు స్వామివారికి ప్రత్యేక సేవలు సమర్పించి, బ్రహ్మోత్సవ ఏర్పాట్లను పర్యవేక్షించారు. సాంస్కృతిక కార్యక్రమాలు భక్తిభావం వెల్లివిరిసేలా ఉభయదాతల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పాట కచేరి భక్తులను విశేషంగాఅలరించింది. గాయనీ గాయకులు ఆలపించిన సంకీర్తనలతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక శోభతో నిండిపోయింది. ఈ కార్యక్రమంలో పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

## నేటి నుంచి నారాయణస్వామి మహాశివరాత్రి ఉత్సవాలు





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారి అభిషేకం విగ్రహానికి ప్రత్యేకంగా అలంకరించిన మండపంలో నెలకొల్పి దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజ నరసింహబాబు, ధర్మకర్త కె.చినఆదినారాయణ అధ్వ ర్యంలో దేవస్థానం ప్రధాన అర్చకులు యం.ప్రసాదుశర్మ పంచామృత ఫలాభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి మూలవిరాట్టును ఇతర దేవతా మూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలను నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆవరణలో గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం తదుపరి దేవస్థానం అధ్వర్యంలో భక్తులతో కలిసి స్వామివారికి మహానైవేద్యం సమర్పించి పూజలుచేసి కర్పూర హారతులు ఇచ్చారు. అనంతరం దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ నిర్వహించగా భక్తులు అధికస ంఖ్యలో పాల్గొన్నారు. అదేవిధంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సోమవారం నుండి ప్రారంభం అవుతా యని దేవస్థానం పరిసరాలను విద్యుత్తు దీపాలం కరణలో అలంకరణ చేసినట్లు భక్తులు అధికసంఖ్యలో పాల్గొని ఉత్సవాలు విజయవంతం చేయాలని ఈఓ కోరారు. ఈ కార్యక్రమంలో ఇఓ శ్రీగిరిరాజ నరసింహ బాబు కుటుంబసభ్యులు, ధర్మకర్త కె.చినఆదినారాయణ, పలువురు భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

## విశేషాలంకరణలో ధ్యాననారాయణస్వామి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండలంలోని రెడ్డిగారికొత్తపల్లె సమీపం లోని నారకొండపై వెలసి అభివృద్ధి చెందుతున్న ధ్యాననారాయణస్వామిని ఆదివారం విశేషాలం కరణ చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి పూజారి రోశిరెడ్డి, నిర్వాహకులు పాశంపెద్దక్క అధ్వర్యంలో పంచా మృత అభిషేకం నిర్వహించి తదుపరి పట్టువస్త్రాలు పూల మాలలతో అలంకరణ చేసి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు స్వామివారిని దర్శిం చుకు ని తీర్థప్రసాదాలు స్వీకరించారు. నాగేంద్రస్వామి పుట్టవద్ద భక్తులు పూజలు చేసి తదుపరి భోజన వితరణలో పాల్గొన్నారు. ఈ కార్యక్ర మంలో రోశిరెడ్డి, పెద్దక్క, తోట రామయ్య, పులి రామిరెడ్డి, పలువురు పాల్గొన్నారు.

# గ్రూప్-2 విజేతలకు ఘన సత్కారం



ఒంగోలు కల్చరల్, మేజర్‌న్యూస్: ప్రభుత్వ ఉద్యోగం సాధించామని ఏమాత్రం విశ్రమించకుండా పట్టుదలతో కృషిచేస్తే జీవితంలో అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చని ఒంగోలు నగర మునిసిపల్ కమిషనర్ డాక్టర్ కోడూరి వెంకటేశ్వరరావు తెలిపారు. ఒంగోలు హర్షిణి డిగ్రీ కళాశాలలో గ్రూప్ 2 విజేతలకు తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. జీవితంలో ఎన్నో కష్టనష్టాలు ఎదురవుతాయని వాటిని ఎదుర్కొని కష్టపడి ప్రిపేర్ అయితే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని ఆయన తెలిపారు. గ్రూప్ 2 విజేతలగా నిలిచిన శ్రీ మోతుకూరి రవీంద్రబాబు, శ్రీ రావూరి సుబ్బారావు ఎంతోమంది యువతకు ఆదర్శం అని, ఎన్నో కష్టాలను ఎదుర్కొని ఆయన ఈరోజు మున్సిపల్ కమిషనర్, ఏఎస్ఓగా ఎంపిక అయ్యారని ఈ సందర్భ ంగా ఆయన అభినందించారు. పిడిసిసి బ్యాంక్ చైర్మన్ కామేపల్లి సీతారామయ్య మాట్లాడుతూ మోతుకూరి రవీంద్రబాబు తనకి చిన్నప్పటి నుంచి తెలుసని అతనికి చాలా కష్టపడే స్వభావం ఉందని, టీచరుగా ఉంటూ ఇలాంటి ఉన్నతమైన ఉద్యోగం సాధించటం గొప్ప విషయం అని ఆయన తెలిపారు. శ్రీ రావూరి సుబ్బారావు ని కూడా అభినందించారు. శ్రీ గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ మోతుకూరి రవీంద్రబాబు మెమొరీ అద్భుతం అని మరియు శ్రీ రావూరి సుబ్బారావు ఇద్దరూ కూడా తను చూసిన వారిలో ఉన్నతమైన జ్ఞాన సంపద కలిగిన వారిని వారి కష్టం ఈరోజు మంచి ఉద్యోగ రూపంలో లభించిందని ఆయన తెలిపారు. తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీ మన్నం శ్రీనివాస్ మాట్లాడుతూ తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం ఏర్పాటులో శ్రీ మోతుకూరి రవీంద్ర తోడ్పాటు మరవరానిదన్నారు. కార్యక్ర మానికి యనమల ఆంజనేయులు అధ్యక్షత వహించగా ఉపాధ్యా యుని ఉపాధ్యాయులు, స్నేహితులు, బంధువులు పాల్గొన్నారు.



## న్యాయస్థానాల సముదాయాన్ని ప్రారంభించిన న్యాయమూర్తులు

పర్చూరు మేజర్ న్యూస్: పర్చూరు న్యాయస్థా నాల సముదాయం శిథిలావస్థకు చేరుకోవడంతో న్యా యస్థా నాల సముదాయని నాగులపాలెంలోని భవనానికి తాత్కా లికంగా తరలించారు. తాత్కాలిక న్యాయస్థానాల సముదా యాన్ని ఆదివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూ ర్తులు, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, రామకృష్ణ ప్రసాద్, లక్ష్మీనా రాయణ, ఆదివార ప్రారంభించారు. అనంతరం కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు. నూతన భవనంలో కోర్టు కార్యకలాపాలు సక్రమంగా సాగేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు. రిటైర్డ్ జడ్జిలు, సునీల్ చౌదరి, రవీంద్ర బాబు, ఒంగోలు, పర్చూరు న్యాయమూర్తులు పాల్గొన్నారు . పర్చూరు బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## భక్తిశ్రద్ధలతో సామూహిక శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వ్రతం

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం టౌన్ హాల్ ప్రాంగణము నందు శ్రీ లలితా త్రిపుర సుందరి పీఠం వారి ఆధ్వర్యంలో ఆదివారం సామూహిక శ్రీలక్ష్మి నరసింహ వ్రతం, శ్రీవారి పుష్ప యోగ మహోత్సవము 300 మంది దంపతులు పాల్గొని ఎంతో ఘనంగా భక్తిశ్రద్ధలతో



నిర్వహించారు అనంతరం పుష్పయాగ శోభయాత్ర మహిళా భక్తులు కోలాటం బృందాలతో అంగరంగ వైభవంగా పుష్పయాగ శోభయాత్ర జరిగింది.

## నాగవరపమ్మ అమ్మవారిని దర్శించుకున్న చీరాల ఎమ్మెల్యే



వేటపాలెం, మేజర్‌న్యూస్: చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆదివారం శ్రీ శ్రీ కనక నాగవరపమ్మ అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారి కృపతో ప్రజలంతా సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థించారు.ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు దేవస్థాన ఈవో పోతిని శ్రీనివాసరావు, ట్రస్ట్ బోర్డు చైర్మన్ ఒలేటి ఆంజనేయులు శాలువాతో సత్కరించి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.తదుపరి వేటపాలెం మండలానికి చెందిన సీనియర్ నాయకులు నాసిక వీరభద్రయ్య మనవడి అన్న ప్రసన్న కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నడవలేని వారిని పిజిఆర్ఎస్‌కు తీసుకురావద్దు: కలెక్టర్



సూర్యప్రతినిధి, బాపట్ల

నడవలేని, మంచాలకు పరి మితం అయి, అనారోగ్యంతో బాధపడుతున్నవారిని పి.జి. ఆర్.ఎస్‌కు తీసుకురావద్దని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలి పారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రతి సోమవారం జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించే పి.జి.ఆర్.ఎస్ కార్యక్రమంలో ప్రజలు సమస్యల అర్జీల ను ఉదయం 10 గంటల నుండి 1 గంట వరకు జాయింట్ కలెక్టర్ భావన, డి ఆర్ ఓ.జి. గంగధర్ గౌడ్ కలసి అర్జీలని స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టరేట్ తో పాటుగా ప్రతి రెవెన్యూ డివి జన్ లో మరియు మండల తహశీల్దార్లు కార్యాలయాలలో ను తహశీల్దార్లు, ఎంపీ డి ఓ లు ప్రజల నుంచి సమస్యల అర్జీలను స్వీకరించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.

# ఘనంగా ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి జన్మదిన వేడుకలు





కనిగిరి, మేజర్‌న్యూస్: కనిగిరి శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి 53వ జన్మదిన వేడుకలు కనిగిరిలో ఘనంగా నిర్వహించారు. సంప్రదాయ కేకు కటింగ్‌లకు పరిమితం కాకుండా, ప్రజాసేవే లక్ష్యంగా విస్తృత సేవా కార్యక్రమాలు చేపట్టి మరోసారి ఆదర్శంగా నిలిచారు. ఈ సందర్భంగా జీవనోపాధి కల్పన లక్ష్యంగా టిఫిన్ బండ్లు, పండ్లు, కూరగాయల వ్యాపారస్తులకు తోపుడు బండ్లు, చిన్న వ్యాపారస్తులకు వ్యాపార గొడుగులు, కనిగిరి కెజిబివి పాఠశాలలో విద్యార్థినుల కోసం వేసవి కాలంలో త్రాగునీటి సౌకర్యం కల్పించేందుకు పెద్ద ఫ్రిడ్జ్ పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమాల అనంతరం లబ్ధిదారులు, పార్టీ నాయకులు, శ్రేణులు కలిసి టిఫిన్ బండ్లు, తోపుడు బండ్లతో కనిగిరి పట్టణంలో భారీర్యాలీ నిర్వహించారు. అలాగే జ్యోతిరావు పూలే పాఠశాలలో 10వతరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. ఈ సంధర్భంగా గిరిజనులతో కలిసి చేపట్టిన కోయనృత్య ప్రదర్శన విశేషంగా ఆకట్టుకుంది. పేద ప్రజల మేలు కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరంచేపట్టడం అభినందనీయం అని కూటమి శ్రేణులను ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ యారవ రమాశ్రీనివాసులు, పట్టణ టీడీపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, ఉపాధ్యక్షులు కొలిపర్తి మారుతీ కుమార్, టిడిపి రాష్ట్ర రైతుఅధికార ప్రతినిధి రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, పార్లమెంట్ అధికార ప్రతినిధి తమ్మనేని వెంకటరెడ్డి, ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ అహ్మద్, టీడీపి సీనియర్ నాయకులు గాయం తిరుపతిరెడ్డి, వివిఆర్ మనోహరరావు, కొట్టే నాగ ప్రసాద్, నీలిశెట్టి అంజినాయుడు, షరీఫ్, గుడిపాటి ఖాదర్, వై.శ్రీనివాసులురెడ్డి, బుల్లా బాలబాబు, వాజిదా కూటమి శ్రేణులు, లబ్ధిదారులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎమ్మెల్యే ఉగ్ర జన్మదిన వేడుకల్లో మన్నేపల్లి కార్తీక్

### పెద్దమ్మతల్లి దేవస్థానంలో ప్రత్యేక పూజలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ అభివృద్ధి ప్రధాత,డైనమిక్ ఎమ్మెల్యే,ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా ఆదివారం మండల కేంద్రమైన సిఎస్‌పురం వి.ఆర్.నగర్ నందు వెలసిన మహిమాన్విత రాచూరి పెద్దమ్మతల్లి దేవస్థానం నందు మండల టిడిపి యువనేత, పంచాయతీ వార్డుమెంబర్ మన్నేపల్లి కార్తీక్ నాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారికి ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి పేరుమీద ప్రత్యేక పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ సకల దేవతల ఆశీస్సులతో ఎమ్మెల్యే ఉగ్రన్న నియోజకవర్గాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి యువతకు ఉపాధి కల్పన, గ్రామాల అభివృద్ధి,ఇతర అన్నిరంగాలు అభివృద్ధి చెందాలని ప్రజాసేవలో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి ఆదర్శంగా ఉండాలని కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మన్నేపల్లి కార్తీక్, బి.వెంకటేష్, మహేంద్ర, ఎస్పీనాయుడు, సుబ్బు, శ్రీను, ధనుంజయ, బత్తుల, పలువురు అభిమానులు ఉన్నారు.







## పండగలా ఉగ్ర జన్మదిన వేడుకలు

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కస్తూరిబాగాంధీ పాఠశాల ఆవరణము నందు ఆదివారం ఒంగోలు పార్లమెంటు తెలుగుదేశం పార్టీఅధ్యక్షులు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి 53వ పుట్టినరోజు సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి సతీమణి రజిని ఆధ్వర్యంలో భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. మొదట హిందూ క్రిస్టియన్ ముస్లిం సాంప్రదాయాలతో ప్రార్థనలు నిర్వహించి చిన్నారులకు విద్యార్థినిలకు మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా సానికొమ్ము తిరుపతిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ కనిగిరిని కనివిని ఎరుగని రీతిలో అభివృద్ధి పదంలో ముందుకు వెళుతున్న మన ప్రియతమ నాయకుడు కనిగిరి టైగర్ సరైనోడు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి 53వ పుట్టినరోజు వేడుకలు మన హనుమంతునిపాడులో జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. మన మండలంలో మన ఎమ్మెల్యేకి రాబోయే స్థానిక ఎన్నికల్లో అన్ని గ్రామ పంచాయతీల సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసి గెలిపించుకొని ఉగ్ర నరసింహ రెడ్డికి గిఫ్ట్‌గా ఇవ్వాలని తెలియజేశారు గ్రామాల్లో ప్రతి ఒక్కరి సమస్యలను పరిష్కరించేందుకు మన ఎమ్మెల్యే అండగా ఉన్నారన్నారు. అనంతరం అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు. క్లస్టర్ ఇంచార్జి మాజీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరపతి రెడ్డి, పల్లాల నరపరెడ్డి, మురహరి నరసయ్య, కోటపాటి శేషయ్య, చీకటి వెంకటసుబ్బయ్య, సానికొమ్ము విజయభాస్కర్‌రెడ్డి, పోతిరెడ్డి తిరుపతిరెడ్డి, కుందూరు వెంకటసుబ్బారెడ్డి, దేవి రెడ్డి రఘునాథ కాశిరెడ్డి, సానికొమ్ము రామ రాఘవరెడ్డి, కుందురు నారాయణరెడ్డి, సానికొమ్ము బ్రహ్మారెడ్డి, దేవిరెడ్డి రాజారామిరెడ్డి, కోటపాటి రమేష్ రెడ్డి, మాలపాటి తిరుపతిరెడ్డి, కత్తి తిరుపాలు, శ్యామల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ ఉడుముల సుబ్బారెడ్డి, మురహరి శ్రీను వేల్పుల శ్రీను, మాసెపోకు ఎర్రయ్య, బలసాని కోటయ్య, పెంచికల రామకృష్ణ, వేశపోగు రాజేష్ ముప్వా రంగసాయి, కూరాకు వెంకట్, తాతపూడి బుజ్జి, గంగిరెడ్డి రమేష్ రెడ్డి, మురహరి నరసయ్య, పెన్న గురవయ్య, గంగాధర్, శుభలక్ష్మి, కూడలి అరుణ, దశరథ, సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి, గాయం సుబ్బయ్య, మల్లెల తిరుపతయ్య, షేక్ జిలాని, కూడలి రోశయ్య, సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, గాయం కృష్ణారెడ్డి, గాయం రామిరెడ్డి, తాతిరెడ్డి వీరనారాయణరెడ్డి, మారెళ్ళ మల్లికార్జున, దేవిరెడ్డి శ్రీనివాసరెడ్డి, శ్యామల పుల్లయ్య, దిరిశనం వెంకటేశ్వర, జి.వెంకట రంగయ్యరెడ్డి, పెరుమల బాల చెన్నయ్య, దమ్ము చెన్నకేశయ్య, నాగంపల్లి సుబ్బయ్య, ఎంఆర్‌ఎఫ్ కోటిరెడ్డి, ముక్కు వెంకటేశ్వర రెడ్డి, ఆకుపాటి వెంకట్రావు, గట్ల కృష్ణారెడ్డి, ముక్కు శ్రీనివాసరెడ్డి, ఆకుపాటి శ్రీను, సూరపు రెడ్డి రామలింగారెడ్డి, సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి, మాలపాటి గోపాల్ రెడ్డి, గాద జయరాం రెడ్డి, గోన సౌలు, పగడాల శ్రీరాములు రెడ్డి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## గోల్డ్‌మెడల్ సాధించిన మారుతీ ప్రసన్న కుమార్‌ను సన్మానించిన మంత్రి డాక్టర్ స్వామి



టంగుటూరు, మేజర్‌న్యూస్: కొండేపి మండలం వెన్నూరు జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థి వెలిదీ శ్రీ మారుతీ ప్రసన్ కుమార్‌ను రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి తన క్యాంపు కార్యాలయంలో సన్మానించారు. ప్రసన్నకుమార్ ఢిల్లీలోని మహర్షి దయానంద్ యూనివర్సిటీలో ఈనెల 2 నుండి 7వరకు జరిగిన స్పెషల్ భారత్ ఒలింపిక్స్ షాట్‌పుట్ క్రీడలో జాతీయ స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించి కొండేపి నియోజకవర్గంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి గౌరవం తీసుకొచ్చిన ప్రసన్నకుమార్‌ను మంత్రి డాక్టర్ స్వామి శాలువా గప్పి పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వెన్నూరు జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పామూరులో ఎమ్మెల్యే ఉగ్ర జన్మదిన వేడుకలు



పామూరు, మేజర్ న్యూస్: కనిగిరి ఎమ్మెల్యే, టీడీపీ ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నర సింహారెడ్డి 53వ జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని టీడీపీ కార్యాలయంలో టీడీపీ,జనసేన,బీజేపీ నేతలు పాల్గొని ఎమ్మెల్యే ఉగ్ర జన్మదిన కేక్‌ను కట్ చేసి అందరికీ తినిపించారు. నొస్సం నాగేంద్రచారి ఆధ్వర్యంలో కేక్‌కట్ అనంతరం బీసీ హాస్టల్‌కు టీవీని బహుక రించారు. ఓగూరి ఏడుకొండలు, సాంబశివరావు ఆధ్వర్యంలో అంకాలమ్మ వీధిలో పేద మహిళలకు చీరలను పంపిణీ చేశారు. కావేరి రసూల్, మోబీనా, మౌలాలి ఆధ్వర్యంలో పేదలకు ఆహార ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు పాల్గొని ఎమ్మెల్యే ఉగ్రకు జన్మదిన శుభా కాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి,జనసేన, నేతలు పువ్వాడి వెంకటే శ్వర్లు (బిల్డర్), అడుసు మల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, మార్నేని రామకృష్ణ, దయిండే శివశంకర్, రేగలగడ్డ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నైలో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర జన్మదిన వేడుకలు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: ఎమ్మెల్యే, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆదివారం చెన్నై మహానగరంలోని కారపాకం ప్రాంతం వృద్ధుల ఆశ్రమంలో మండలానికి చెందిన టీడీపీ జనసేన బిజెపి నాయకులు అభిమానులు మండల టిడిపి సీనియర్ నాయకులు మన్నేపల్లి రవికుమార్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అభిమానుల ఆనందోత్సాహాల మధ్య రవికుమార్, బోయళ్ల నారాయణరెడ్డి పలువురు కేక్ కటింగ్ చేసి పంచుకున్నారు. ఈ సందర్భంగా వృద్ధాశ్రమానికి ఆర్థిక సహకారం అందజేశారు. ఈ కార్యక్ర మంలో మన్నేపల్లి రవికుమార్, బోయళ్ల నారాయణరెడ్డి,తిరుమలశెట్టి కిరణ్, తోట నారాయణ, కసీదు నారాయణ, బోయిన రాయుడు, మన్నేపల్లి కృష్ణ, సంగిశెట్టి శ్రీనాథ్, కె.కిషోర్, యం.వెంకటనారాయణ, బోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగ్ర నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కనిగిరి శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం వెలిగండ్లలోని టిడిపి కార్యాలయంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు కీలం ఇంద్రభూపాల్ రెడ్డి రాష్ట్ర టిడిపి కార్యదర్శి వెంకటసుబ్బారెడ్డి పాల్గొన్నారు కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పేదలకు బియ్యం, కూరగాయలు రామగోపాలపురం గ్రామానికి చెందిన రిటైర్డ్ టీచర్ దేవి రెడ్డి రామిరెడ్డి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ రైతు అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ రెడ్డి, మండల రైతుఅధ్యక్షుడు కేసర్ రమణారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు బొబ్బ రమణారెడ్డి చిలకల వెంకటేశ్వర్ రెడ్డి, తెలుగుదేశం నాయకులు సింగల్ విండో డైరెక్టర్ సాల్మన్ రాజ్, మహిళలు పాల్గొన్నారు.





## వైభవంగా "సాయిబాబా సత్సంగ వార్షికోత్సవం

### సాయిబాబా నామస్మరణతో మారుమ్రోగిన "చీమకుర్తి"

### పోటెత్తిన భక్తజనం – 4 వేల మందికి అన్న ప్రసాదం

చీమకుర్తి,మేజర్‌న్యూస్: చీమకుర్తిలో శ్రీసాయిబాబా సత్సంగా వార్షికోత్సవం ఆంగరంగ వైభవముగా నిర్వహించారు. చీమకుర్తి పట్టణంలోని ఎమ్మెస్సార్ కళాశాల దగ్గర సాయిబాబా సత్సంగ్ కేంద్రంలో ఆదివారం ఉదయం నుంచి నిత్యప్రార్థన, పారాయణ, సాయిబాబా నామాలాపన, సాయిబాబా నామం, పూజ్యశ్రీ బాబూజీ ఆడియో, వీడియోల దృశ్యమాలికలు, సాయి బాబూజీ గ్రామోత్సవం, శరత్ చంద్రికలు, భక్తుల అనుభవాలు, శ్రీ బాబూజీ దర్శనం (వీడియో), హారతి కార్యక్రమాలు నిర్వహించారు.

**కనుల పండువుగా నగరోత్సవం**

చీమకుర్తి పట్టణంలో సాయిబాబా సత్సంగ నగరోత్సవం మేళ తాళాలతో, మంగళ వాయిద్యాలతో కనుల పండువుగా జరిగింది. నగరోత్సవం స్థానిక ఎమ్మెస్సార్ జూనియర్ కళాశాల వద్ద నుండి బయలుదేరి మెయిన్ రోడ్, ఇసుకవాగు సెంటర్ మీదగా కొనసాగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్ పర్సన్ మన్నం రాజేశ్వరి, ఎం వి ఆర్ గ్రూప్స్ అధినేత, ఏ.ఎం.సీ మాజీ చైర్మన్ మారం వెంకారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ కొత్రపు రాఘవ, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కె.గంగాధర్, పారిశ్రామికవేత్త రావిపాటి రాంబాబు, చలవాది పార్థసారథి, ముత్యాల ప్రసాద్ నిర్వాహకులు ఎం.ఎస్. ఆర్.,జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వి.వి.శివారెడ్డి మరియు భక్తులు భారీ సంఖ్యలో హాజరైనారు.

## ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షునిగా అయ్యప్ప

### – జిల్లా మహిళా అధ్యక్షురాలుగా లక్ష్మి



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షులుగా చంబళ్ల అయ్యప్ప, మహిళా అధ్యక్షురాలుగా రుద్ర బోయిన లక్ష్మి ఎన్నికయ్యారు. ఒంగోలులోని ఏపీ ముదిరాజ్ మహాసభ నూతన జిల్లా కార్యాలయంలో ఎంపికకు సంబంధించిన నియామక పత్రాన్ని ఏపీ ముదిరాజ్ మహాసభ నాయకుల చేతుల మీదుగా అయ్యప్ప, లక్ష్మి ఆదివారం అందుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమానికి సంఘం జిల్లా గౌరవ ముఖ్య సలహాదారులు దాసు వెంకట్రావు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీ ముదిరాజ్ మహాసభ జిల్లా మాజీ అధ్యక్షులుగా పనిచేసిన చంబళ్ల శ్రీనివాసరావు స్థానంలో ఆయన కుమారుడు అయ్యప్ప ఎంపిక కావటం శుభ పరిణామం అన్నారు. జిల్లా గౌరవ ఉపాధ్యక్షులు బుడిగి కొండయ్య మాట్లాడారు. అనంతరం నూతనంగా జిల్లా అధ్యక్షులుగా ఎంపికైన అయ్యప్ప మాట్లాడుతూ తనను జిల్లా అధ్యక్షులుగా ఎంపిక చేసిన సంఘం జాతీయ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్, రాష్ట్ర అధ్యక్షులు కోమటి విష్ణువర్ధన్‌లకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి డొప్ప సుబ్బయ్య, ఒంగోలు దగ్గర ఉపాధ్యక్షులు నక్కా భాను, నగర కార్యదర్శి గంటా శ్రీను, చంబళ్ల కోటిలింగం, వీరేపల్లి సుబ్బారావు, వీరేపల్లి శ్రీనివాసరావు, కొండలరావు, కన్నా శ్రీను, తాడి శ్రీనివాసరావు (టైలర్), తాడి శ్రీనివాసరావు (ఆర్టీసీ), మాకాని వెంకటేశ్వర్లు, తాడి కొండలు, ఏలూరి రామయ్య, ఏలూరు పూర్ణచంద్రరావు, బోలా మస్తాన్ తదితరులు అయ్యప్పను, పూల గుచ్చాలతో, దుస్సాలువాలతో అవినందించారు.

## నేడు పాస్ పుస్తకాలు పంపిణీకి ఎమ్మెల్యే హాజరు

లింగసముద్రం మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన లింగసముద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటలకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తహసిల్దార్ హనుమాయమ్మ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ముద్రించిన పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమానికి శాసనసభ్యులు శ్రీ ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొంటారని ఆయన చేతుల మీదుగా, రైతులకు పుస్తకాలు అందజేయడం జరుగుతుందని తెలిపారు.







# పాకల తీరానికి బీచ్ ఫెస్టివల్ శోభ

- రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక బీచ్‌ల్లో ఒకటిగా అభివృద్ధి
- 14, 15 తేదీల్లో రెండు రోజుల పాటు బీచ్ ఫెస్టివల్
- బీచ్ ఫెస్టివల్‌తో టూరిజం రేసులో పాకల
- ఫెస్టివల్ ఏర్పాట్లలో ఏవీ విడుదల, బీచ్‌లో పారిశుద్ధ్య పనుల్లో మంత్రి, కలెక్టర్

సూర్యప్రతినిధి, ఒంగోలు

రాష్ట్రంలో 100 ప్రముఖ పర్యాటక బీచ్‌ల్లో పాకల బీచ్ ఒకటిగా అభివృద్ధి చేయడం జరిగిందని, ఈ నెల 14,15 తేదీల్లో రెండు రోజుల పాటు పాకల బీచ్ ఫెస్టివల్‌ను అద్భుతంగా నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. సింగరాయకొండ మండలం, పాకల బీచ్ లో ఈనెల 14, 15 తేదేల్లో జరగనున్న బీచ్ ఫెస్టివల్ సందర్భంగా ఆదివారం ఉదయం మంత్రి స్వామి, జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు, మ్యారిటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీలతో కలసి ఏవీని విడుదల చేసిన అనంతరం బీచ్‌లో పారిశుద్ధ్య పనుల్లో స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి స్వామి మాట్లాడుతూ 2014–19 మధ్య కాలంలో విశాఖపట్నం బీచ్ మాదిరిగా అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ఆ బీచ్‌లో వున్న విధంగా పారమిట్ వాల్, సిమెంట్ రోడ్డు నిర్మాణానికి అప్పటి జిల్లా కలెక్టర్‌తో చర్చించి నిధులు మంజూరు చేయించి నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో 100 ప్రముఖ పర్యాటక బీచ్‌ల్లో పాకల బీచ్ ఒకటిగా అభివృద్ధి చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా పర్యాటక ప్రాంతంగా పాకల బీచ్ ను కూడా గుర్తించి యోగా ఆంధ్ర కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పాకల బీచ్ లో నిర్వహించిన యోగా కార్యక్రమాన్ని రాష్ట్ర స్థాయిలో ప్రోమో గా వాడుకోవడం జరిగిందన్నారు. ఈ నెల 14, 15 తేదీల్లో రెండు రోజుల పాటు నిర్వహించే పాకల బీచ్ ఫెస్టివల్ లో హెలికాప్టర్ రైడింగ్, బోట్ రైడింగ్, పారా రైడింగ్, బీచ్ వాలీ బాల్, బీచ్ కబడీ వంటి క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఫుడ్ స్టాల్స్ వంటివి ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి వివరించారు. ఈ బీచ్ ను అభివృద్ధి చేసిన తర్వాత జిల్లాలోని అన్నీ ప్రాంతాలనుండి పెద్ద సంఖ్యలో సందర్శకులు రావడం జరుగుచున్నదన్నారు. గత నెల సంక్రాంతి సమయంలో రోజుకు సుమారు 10 వేల మంది వరకు ఈ పాకల బీచ్ కు రావడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ బీచ్లో బే వాచ్ టవర్ ను ఏర్పాటు చేసి వచ్చే సందర్శకులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడం వలన ఈ సంవత్సరం ఒక్క మరణం కూడా సంభవించలేదని మంత్రి గుర్తు చేశారు. అత్యంత సురక్షిత బీచ్ గా పాకల బీచ్ ను అభివృద్ధి చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పాకల బీచ్ ప్రాముఖ్యత ను తెలియ చేసే కార్యక్రమాలను చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. ఒంగోలు శాసన సభ్యులు శ్రీ దామచర్ల జనార్దన్ రావు గారిచే 9వ తేదీఒంగోలులో కర్టన్ రైజర్ ప్రోగ్రాం, అలాగే 10వ తేదిన సంభందిత శాసన సభ్యుల ఆధ్వర్యంలో కందుకూరు, కనిగిరి, పొదిలి లో 2కె రన్ నిర్వహించడం జరుగుతుందని మంత్రి వివరించారు. 14వ తేదీ ఉదయంన పాకల బీచ్ ఫెస్టివల్ ను ప్రారంభించు కోవడం జరుగుతుందన్నారు. పాకల బీచ్ ఫెస్టివల్ అద్భుతంగా నిర్వహించేలా అన్నీ ఏర్పాట్లు చేపడుతున్నట్లు మంత్రి తెలిపారు. జిల్లా ప్రజలు కుటుంబ సమేతంగా ఈ బీచ్ ఫెస్టివల్ కు హాజరై సంతోషంగా గడపాలని ఈ సందర్భంగా మంత్రి ప్రజలను కోరారు. జిల్లా కలెక్టర్ పి రాజాబాబు మాట్లాడుతూ, ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించే పాకల బేచ్ ఫెస్టివల్ సందర్భంగా కర్టన్ రైజర్గా రూపొందించిన వీడియో ప్రోమో ను ఈ రోజు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. పర్యాటక బీచ్‌గా పాకల బీచ్ ను మరింతగా అభివృద్ధి చేసేందుకు బీచ్ ఫెస్టివల్ వంటి కార్యక్రమాలు ఎంతగానో తోడ్పడుతాయన్నారు. బీచ్ ను ఒకసారి అభివృద్ధి చేసి సదుపాయాలు కల్పిస్తే ప్రజలంతా బీచ్ ను సందర్శించి ఎంతో ఆనందంగా, సంతోషంగా గడుపుతారన్నారు. ఈ పాకల బీచ్ లోతు తక్కువతో సురక్షిత బీచ్ అని కలెక్టర్ తెలిపారు. రెండు రోజుల పాటు నిర్వహించనున్న పాకల బీచ్ ఫెస్టివల్ లో సందర్శకులను అలరించే, ఉత్సాహ పరిచే అనేక సాంస్కృతిక కార్యక్రమాలు, వినోద కార్యక్రమాలు, ఫుడ్ స్టాల్స్, వాటర్, బీచ్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. జిల్లా ప్రజలు ఈ బీచ్ ఫెస్టివల్ కు హాజరై సంతోషంగా గడపాలని కోరారు. ఏపి మారి టైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్యనారాయణ మాట్లాడుతూ, ఈ నెల 14, 15న రెండు రోజుల పాటు నిర్వహించే పాకల బీచ్ ఫెస్టివల్ సందర్భంగా స్వచ్ఛ పాకల కార్యక్రమాన్ని ఏర్పాటుచేసుకుని వివిధ కళాశాల విద్యార్థులను భాగస్వాములు చేసి బీచ్ ను శుభ్రం చేసే కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎంత శుభ్రంగా ఉంటే అంత ఆరోగ్యంగా ఉంటారన్నారు. ప్రకాశం జిల్లాలో పర్యాటకంగా మంచి అనుకూలమైన బీచ్ పాకల బీచ్ అన్నారు. జిల్లా లోని అన్నీ వర్గాల ప్రజలు ఉత్సాహంగా ఈ పాకల బీచ్ ఫెస్టివల్ ల్లో పాల్గొనాలని ఆయన ప్రజలను కోరారు. ఏపి పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ మాట్లాడుతూ భవిష్యత్ లో పాకల బీచ్ రాష్ట్రంలో అభివృద్ధి చెందిన మొదటి పది బీచ్ లో పాకల బీచ్ ఉంటుందని ఆశిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యాటక రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గా పాకల బీచ్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. అనంతరం పాకల బీచ్ ఫెస్టివల్ సందర్భంగా ఏర్పాటుచేసిన ప్రచార వాహనాలను ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక వ్యవహారాల శాఖ సంచాలకులు మల్లికార్జున రావు, పర్యాటక శాఖ మేనేజర్ నాంచారయ్య, ఆర్ డి ఓ లక్ష్మీ ప్రసన్న, పాకల గ్రామ సర్పంచ్ శేఖర్, వివిధ శాఖల అధికారులు తదతరులు పాల్గొన్నారు.

# ప్రాజెక్టు వద్ద జంగిల్ తొలగింపు

## హర్షం వ్యక్తం చేస్తున్న ఆయకట్టు రైతులు



లింగసముద్రం (మేజర్‌న్యూస్): రాళ్లపాడు ప్రాజెక్టు కట్టకు రెండువైపులా అడవిని తలపిస్తూ పెరిగిన చిల్ల చెట్లను తొలగించాలని గతంలో ఎన్నోసార్లు ఆయికట్టు రైతులు ప్రజాప్రతినిధులకు, ఉన్నతాధికారులను కోరినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదు. చిల్ల చెట్లు పెరగడం వల్ల కట్టకు ప్రమాదం పొంచి ఉందని రైతులు అనేకసార్లు ఆందోళన కూడా వ్యక్తం చేశారు.ప్రాజెక్టు వద్ద పనిచేస్తున్న సిబ్బంది రోడ్డు పైకి వచ్చిన చెట్ల కొమ్మలను కొంతమేరకు తొలగించేవారు తప్ప అంతకుమించి ఎలాంటి జంగిల్ తొలగించిన దాఖలాలు లేవు. కందుకూరుగా శాసనసభ్యులుగా ఇంటూరి నాగేశ్వరరావు గెలిచిన తరువాత ఈ సమస్య గురించి ఆయకట్టు రైతులు ఆయనకు విన్నవించుకున్నారు. కట్టకు రెండు వైపులా ఉన్న చెట్లను తొలగించకపోతే కట్టకు ప్రమాదం పొంచి ఉందని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన ఆయన త్వరలోనే జంగిల్ తొలగించేలా చర్యలు తీసుకుంటామని అప్పట్లో ఆయకట్టు రైతులకు ఆయన హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీ ప్రకారం శాసనసభ్యులు నాగేశ్వరరావు రాళ్లపాడు ప్రాజెక్టు కట్టకు రెండువైపులా ఉన్న చిల్లచెట్లను పూర్తిగా తొలగించేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా సోంపల్లి మనోహర్ మాట్లాడుతూ రాళ్లపాడు ప్రాజెక్టు ఒక పర్యాటక ప్రదేశంగా తయారు చేస్తామని,గత ప్రభుత్వం రాళ్లపాడు ప్రాజెక్టు వద్ద ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టకపోవడంతో ఆయకట్టు రైతాంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొందని అన్నారు. కనీసం గ్రీజు కూడా పెట్టిన దాఖలాలు కూడా లేవన్నారు. కానీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరావు రాళ్లపాడు ప్రాజెక్టు మీద ప్రత్యేకంగా చొరవ తీసుకొని ఇప్పటివరకు రెండు కోట్లకు పైగా అభివృద్ధి పనులను చేపించారని, భవిష్యత్తులో ఇంకా నిధులు తీసుకువచ్చి ప్రాజెక్ట్ అభివృద్ధికి ఎమ్మెల్యే కృషి చేస్తారని మనోహర్ అన్నారు. మళ్లీ ఇప్పుడు ఎఫ్డిఆర్ పనులకి ఒక కోటి పది లక్షల మంజూరయ్యాయని త్వరలోనే ఆ పనులను కూడా మొదలుపెట్టడం జరుగుతుందన్నారు. ప్రాజెక్టు అభివృద్ధి కోసం ఎమ్మెల్యే ఇంటూరు నాగేశ్వరావు కృషి చేస్తుంటే ఓర్వలేని వైసీపీ నాయకులు అసత్య మాటలు మాట్లాడుతూ ఉన్నారని, జరుగుతున్న అభివృద్ధిని తెలుసుకొని మాట్లాడాలని సూచించారు.

# విద్యతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల్లో ముందుండాలి






రేపల్లె, మేజర్‌న్యూస్: ప్రతి విద్యార్థి విద్యతో పాటు సాంస్కృతిక సేవా కార్యక్రమాలలో ముందుండాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు.డాక్టర్ చలపతిరావు ఎడ్యుకేషనల్ సొసైటీ రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ 23వ వార్షికోత్సవ వేడుకలు శనివారం చాలా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ డాక్టర్ చలపతిరావు ఎడ్యుకేషనల్ సొసైటీ రామకృష్ణ ఇంగ్లీష్ మీడియం ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తూ విద్యారంగం తో పాటు సమాజంలో సహాయం చేసే విధంగా విద్యను బోధించడం అభినందనలు అన్నారు. పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ మల్లికార్జున రావు మాట్లాడుతూ ఈరోజుల్లో ఎంతో




చక్కగా మంచి కార్యక్రమాలను, చదువే కాకుండా స్వయంగా చేయడం విద్యార్థులకు నేర్పిస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. ప్రతి విద్యార్థి సొంతంగా తమ ఆలోచనలతో తమలో ఉన్న సృజనాత్మకతను ఇలాంటి కార్యక్రమాల ద్వారా బయటికి తీయవచ్చు అని తెలిపారు. వార్షికోత్సవ వేడుకలలో చిన్నారులు ప్రదర్శించినటువంటి నృత్య ప్రదర్శనలు,నాటికలు చూసి..చాలా విలువలతో కూడిన మంచి సందేశాన్నిచ్చే కార్యక్రమాలు ప్రదర్శించారని కొనియాడారు.కరస్పాండెంట్ అవర్త ని ప్రెసిడెంట్ మహేష్ ని ఉద్దేశించి మాట్లాడుతూ విలువలతో కూడిన విద్యను అందిస్తూ సమాజంలో సేవా కార్యక్రమాలు చేపడుతున్నందుకు వారిని అభినందించారు. విద్యతో పాటుగా మంచి అంశాలను విద్యార్థులకు బోధిస్తున్నారని, ఈ రోజుల్లో ఇటువంటి విలువలతో కూడిన విద్య అందజేయడం చాలా ముఖ్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పట్టణ పుర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లో ఎమ్మెల్యే ఉగ్ర జన్మదిన వేడుకలు

పామూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ పామూరు మండల బీసీ సెల్ అధ్యక్షులు మల్లెబోయిన బాల బ్రహ్మయ్య ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో కనిగిరి ఎమ్మెల్యే టిడిపి ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లెబోయిన బాల బ్రహ్మయ్య క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేసి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం కేక్‌ను నేతలు, కార్యకర్తలకు తినిపించి ఆనందం పంచుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి బీసీ సెల్ మండల అధ్యక్షులు మల్లెబోయిన బాల బ్రహ్మయ్య యాదవ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి ప్రజాసేవలో ముందుంటూ కనిగిరి నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. ఈ వేడుకల్లో టిడిపి తెరగలదిన్నె బూత్ ఇన్చార్జి ఆవుల రమణమ్మ, మాజీ సర్పంచ్ మల్లెబోయిన గురు బ్రహ్మయ్య, ఎంపీటీసీ సభ్యులు నబోట్ల నాగార్జున, ప్రసాద్, నారాయణ, తిరగలదిన్నె గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కారంచేడులో నేత్రదానం



కారంచేడు, మేజర్‌న్యూస్: కారంచేడు గ్రామానికి చెందిన యార్లగడ్డ నాగేశ్వరరావు మృతి చెందగా నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. నేత్రదాన ప్రతినిధులు యార్లగడ్డ వెంకన్న, దగ్గుబాటి ఆంజనేయులు కు సమాచారం అందించగా గుంటూరు శంకర కంటి వైద్యులకు సమాచారం అందించారు. శంకర కంటి వైద్యులు చేతన్ బృందం కారంచేడు వచ్చి నాగేశ్వరరావు కార్నియాలను సేకరించారు. నేత్రదానం చేసినందుకు దాత భార్య సూర్యకుమారి, కుమార్తె మంత్రి అనంతలక్ష్మిలకు నేత్రదాన ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు.



## నాగార్జునరెడ్డికి నివాళులర్పించిన జంకె

మార్కాపురం, మేజర్‌న్యూస్: పట్టణ మాజీ వ్యవసాయమార్కెట్ చెర్మన్ దుగ్గిరెడ్డి క్రిష్ణరెడ్డి కుమారుడు నాగార్జున రెడ్డి (బాబీ) పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళిలు అర్పించి వారి కుటుంబ సభ్యులకు ఏపీఐఐసి మాజీ ఛైర్మన్ మార్కాపురం మాజీ శాసనసభ్యులు జంకె వెంకటరెడ్డి ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## దుగ్గిరెడ్డి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే

సూర్యప్రతినిధి, మార్కాపురం

పట్టణంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ డి.వి.కృష్ణారెడ్డి తనయుడు నాగార్జునరెడ్డి(44) అనారోగ్యంతో బాధపడుతూ మృతిచెందగా విషయం తెలుసుకున్న గిద్దలూరు మాజీ శాసనసభ్యులు, మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇంచార్జి అన్నా రాంబాబు నాగార్జునరెడ్డి పార్థీవదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## రిషికేష్ - ఉత్తరఖండ్ ప్రభుత్వ పాఠశాలల సందర్శన



గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఛలో ఢిల్లీ కార్యక్రమంలో భాగంగా ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పోరాటంలో భాగంగా ఎస్టియు మార్కాపురం జిల్లా అధ్యక్షులు టి.కె.యస్ ప్రసాద్, ప్రధాన కార్యదర్శి ఆర్ దేశా నాయక్ ఆధ్వర్యంలో 20 మందికి పైగా ఉపాధ్యాయులు పాల్గొని ఉద్యమ పోరాట స్ఫూర్తిని నిలిపి మిగతా జిల్లల రాష్ట్రాల మన్ననలు పొందినారు. ఈ సందర్భంగా ఉత్తరాఖండ్ రాష్ట్రం రుషికేష్‌లోని ప్రభుత్వ ఆదర్శ ప్రాథమిక పాఠశాలను ఎస్టియు మార్కాపురం జిల్లాశాఖ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, వారి బృందంతో కలిసి సందర్శించడం, ఆ రాష్ట్రప్రభుత్వ విద్యావిధానం, పాఠశాల వసతులుఉ ఉపాధ్యాయుల జీతభత్యాలు తదితరాల గురించి, మన రాష్ట్ర విద్యావిధానంద పాఠశాలల గురించి,ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులతో చర్చిస్తున్న సందర్భం. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, స్టాఫ్ మమ్ములను ఆహ్వానించి మాతో మెలిగిన తీరు స్ఫూర్తిదాయకం– అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రామ్ ప్రసాద్ పిల్లి రమణా రెడ్డి, సుబ్బా రెడ్డి, శివ ప్రసాద్, చంద్రమోహన్, యేలం వేణు గోపాల్, జెడ్‌సి రంగయ్య, బెల్లం వేణు గోపాల్, అంకన్న, మస్తాన్ సాయి బాబా మొదలగువారు పాల్గొన్నారు.



## ఘనంగా విజయలక్ష్మీపురంలో హ్యాపీ సండే




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా కలెక్టర్ వి.వినోద్ కుమార్ ఆదేశాల మేరకు, ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ సూచనల మేరకు కమిషనర్ రఘునాథ రెడ్డి ఆధ్వర్యంలో విజయలక్ష్మీపురం రోటరీ కళ్యాణ మండపం వద్ద ఆదివారం హ్యాపీ సండే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు కూచిపూడి నృత్యాలు సహా ఇతర భారతీయ సంప్రదాయ నృత్యాలను అద్భుతంగా ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. అలాగే చిన్నారులు సంప్రదాయ శ్లోకాలు చెప్పడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.శ్రీ కృష్ణ రాయబారం పౌరాణిక ధారావాహిక ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేసింది.ఈ సందర్భంగా కమిషనర్ +. రఘునాథ రెడ్డి మాట్లాడుతూ, ఇలాంటి కార్యక్రమాలు పిల్లల్లో సాంస్కృతిక విలువలు, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడంతో పాటు ప్రజలలో ఆనందాన్ని కలిగిస్తాయని తెలిపారు. ప్రతి ఆదివారం ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా పట్టణంలో సానుకూల వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ మూకిరి చంద్ర మోహన్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ .సర్వేపల్లి మల్లికార్జున రావు అధికారులు,డ్వాక్రా మహిళలు ,పురపాలక సిబ్బంది మరియు ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన నిర్వాహకులు, మున్సిపల్ సిబ్బంది మరియు పాల్గొన్న చిన్నారులను కమిషనర్ శ్రీ రఘునాథ రెడ్డి గారు అభినందించారు.

## ‘ఓ పుస్తకం చదువుకొందాం’ పుస్తకావిష్కరణ



అద్దంకి, మేజర్‌న్యూస్: సాహితీ కౌముది ఆధ్వర్యంలో, ప్రముఖ సాహితీ వేత్త పుట్టంరాజు శ్రీరామచంద్ర మూర్తి రచించిన “ఓ పుస్తకం చదువుకొందాం” గ్రంథ పుస్తకావిష్కరణ సభ ఆదివారం ఉదయం అద్దంకిలోని పుట్టంరాజు కళాక్షేత్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సభకు సాహితీకౌముది గౌరవా ధ్యక్షులు, ప్రముఖ సాహితీవిమర్శకులు వారణాసి రఘురామశర్మ అధ్యక్షత వహించారు. సభలో ఆయన మాట్లాడుతూ ఈ గ్రంథం సమకాలీన తెలుగు కథాసాహిత్యానికి ఒక విలువైన విమర్శా దస్తావేజుగా నిలుస్తుందని, పాఠకులను పుస్తక పఠనానికి ప్రేరేపించే శక్తి ఈ గ్రంథంలో స్పష్టంగా కనిపిస్తుందని ప్రశంసించారు. గ్రంథ సమీక్షను డి.వి.యం. సత్యనారాయణ నిర్వహించారు. 105 మంది కథారచయితల కథాసంపుటాలపై రచయిత చేసిన సమీక్షలు అపారమైన శ్రమకు, సహృదయతకు, సాహిత్య నిబద్ధతకు నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు.

## టిడిపి కార్యాలయంలో ఎమ్మెల్యే ఉగ్ర జన్మదిన వేడుకలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రజాసేవ లక్ష్యంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తున్న డైనమిక్ శాసనసభ్యులు, ఒంగోలు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆదివారం స్థానిక టిడిపి కార్యాలయంలో మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరిరమేష్ అధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి జనసేన బిజెపి కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానుల హర్షధ్వానాల మధ్య కేక్ కటింగ్ చేసి ఒకరికొకరు పంచుకుని పలువురికి పంచి పెట్టారు.ఈ కార్యక్రమంలో బొబ్బూరి రమేష్, డాక్టర్ బొమ్మనబోయిన వెంగయ్య, యన్.సి. మాలకొండయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, ఏ.రామకృష్ణంరాజు, చెరుకుపల్లె వెంకటరెడ్డి, సర్పంచ్ శ్రీరాంపద్మావతి, ఉపసర్పంచ్ పాముల పాటి నరసయ్య, జి.హేమసుందరం, కె.యేసురత్నం, మహబూబ్ బాషా, ఆర్.వి.ఏసుదాసు, శేఖర్, ఖలీల్, ఖాజా, వెంకటేశ్వర్లు, వెంకటనారాయణ, ప్రసాద్, రవి, రవణయ్య, పలువురు అభిమానులు పాల్గొన్నారు.



## క్రికెట్ విన్నర్ టీమ్‌కు అభినందనలు

రేపల్లె, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్రం భద్రాచలం లో ఈ నెల 2 వ తారీకు నుంచి 7 వ తారీకు జరిగిన ఉభయ రాష్ట్రాల బ్రాహ్మణ, పురోహిత క్రికెట్ పోటీలలో విజయం సాధించిన మోపిదేవి జట్టు క్రీడా కారులను ఆదివారం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సోదరులు అనగాని శివప్రసాద్ ప్రత్యేకంగా అభినందించారు.ఇందులో రెండు రాష్ట్రాల నుంచి 12 జట్లు తలపడగా ఫైనల్స్ లో కాకినాడ, మోపిదేవి జట్లు తలపడ్డాయ్ ఆ ఫైనల్ మ్యాచ్ లో మోపిదేవి టీం కాకినాడ పై అద్భుతమైన విజయాన్ని సాధించిందని సందర్భంగా విన్నర్ టీం కి అభినందనలు తెలిపారు.







# సేవా హృదయం.. ఎమ్మెల్యే ఉగ్ర తత్వం

**నలుగురికి సేవ చేయడమే నిజమైన జన్మదిన వేడుక. పేదలకు భరోసా కల్పిస్తూ, వారికి జీవనోపాధి చూపించే ప్రతి ప్రయత్నం నిజంగా అభినందనీయం" అంటూ కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చేసిన వ్యాఖ్యలు జన్మదిన రాజకీయాలకు కొత్త నిర్వచనం ఇచ్చాయి. తన జన్మదినాన్ని ఆర్భాటాలకు దూరంగా, సేవా కార్యక్రమాలకు అంకితం చేయడం ద్వారా ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించారు.**

- వేడుకలోనూ ప్రజలే ప్రథమం
- జన్మదినోత్సవాన్ని సేవా కార్యక్రమాలుగా మార్చిన ఉగ్ర
- ప్రజలకు సేవ చేయడమే నా ప్రథమం కర్తవ్యం
- ఆర్భాటాలకు దూరంగా ప్రజలతో పుట్టినరోజు వేడుకలు
- ఆదర్శ నాయకత్వానికి మరో ఉదాహరణ ఉగ్ర

సూర్యప్రతినిధి, ఒంగోలు

రాజకీయాల్లో జన్మదినం అంటే ఫ్లెక్సీలు, బోర్డులు, ఆర్భాటాలే అన్న అపోహను కనిగిరి ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పూర్తిగా కూల్చేశారు. "నలుగురికి సేవ చేయడమే నిజమైన జన్మదిన వేడుక" అంటూ తన జన్మ దినోత్సవాన్ని సేవా కార్యక్రమాలుగా మార్చడం ద్వారా ప్రజాసేవే తన రాజకీయ అస్త్రం అని బలంగా చాటారు. కనిగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదినం సందర్భంగా చేపట్టిన సేవా కార్యక్రమాలు రాజకీయ వర్గాల్లోనే కాకుండా, సామాన్య ప్రజల్లోనూ చర్చనీయాంశంగా మారాయి. పేదలు, నిరు పేదలు, అవసరాల్లో ఉన్న కుటుంబాలకు అండగా నిలు స్తూ నిర్వహించిన కార్యక్రమాలు "సేవే లక్ష్యం సంకల్పమే శక్తి ప్రజలే ప్రథమం" అనే ఆయన రాజకీయ తత్వాన్ని మరోసారి స్పష్టంగా చాటాయి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర మాట్లాడుతూ "నా జన్మదినం సందర్భంగా సేవా కార్యక్రమాలను చేపట్టిన ప్రతి ఒక్కరికీ నా హృదయ పూర్వక కృతజ్ఞతలు. ప్రజల జీవితాల్లో చిన్న మార్పు తీసుకొచ్చినా అదే నాకు నిజమైన ఆనందం" అని పేర్కొన్నారు. పేదలకు కేవలం సహాయం చేయడమే కాకుండా, వారికి శాశ్వత జీవనోపాధి చూపించే దిశగా తీసుకుం టున్న ప్రతి అడుగు సమాజానికి ఆదర్శంగా నిలుస్తోందని స్థానికులు ప్రశంసిస్తున్నారు. రాజకీయాల్లో పదవులు కాదని, ప్రజాసేవే అసలైన లక్ష్యమని మరోసారి నిరూపించిన ఉగ్ర జన్మదిన వేడుకడ కనిగిరి రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపుగా నిలిచింది.

ప్రతిపక్షాల ఆర్భాట రాజకీయాలకు భిన్నంగా, ప్రజల అవసరాలే రాజకీయ అజెండాగా ముందుకు సాగుతున్న ఉగ్ర కనిగిరిలో తనదైన 'సేవా బ్రాండ్ పాలిటిక్స్'ను బలంగా నెలకొల్పుతున్నారు. కేవలం హామీలు కాదుడ ప్రత్యక్ష సేవలే తన రాజకీయ బలం అన్న సందేశాన్ని ఈ జన్మదినం ద్వారా స్పష్టంగా ప్రజల్లోకి తీసుకెళ్లారు. పదవులు తాత్కాలికమని, ప్రజల విశ్వాసమే శాశ్వతమని రాజకీయంగా చాటిన ఈ జన్మదిన వేడుకడ రాబోయే రోజుల్లో కనిగిరి రాజకీయ సమీకరణాలపై ప్రభావం చూపే శక్తివంతమైన సంకేతంగా మారిందన్న అభిప్రాయం రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది.



## బడ్జెట్‌లో కేటాయింపులు జరపాలని వినతి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఈనెల 14న ప్రవేశపెట్టనున్న రాష్ట్ర బడ్జెట్‌లో ఉద్యోగుల బకాయిలకు సంబంధించి కేటాయింపులు జరపాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కిరణ్ కుమార్‌రెడ్డి కోరారు. ఆదివారం ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్‌ను సంఘ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులకు సంబంధించిన పలు సమస్యలు, డిమాండ్లను దామచర్ల దృష్టికి తీసుకెళ్లారు. సంఘ పక్షాన 'రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం' ఉద్యోగులతో కలిసి పలు సమస్యలు చర్చించుకోవడం జరిగిందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల పక్షాన ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించదలిచాం, అందులో భాగంగా ప్రస్తుతం రాష్ట్ర బడ్జెట్ సమావేశాల తేదీలను రాష్ట్రమంత్రిమండలి నిన్న ఖరారుచేసిన నేపథ్యంలో ఉద్యోగులకు ఇప్పటికే మంజూరు చేసి పెండింగ్లో ఉన్న బకాయిలు, అలాగే మంజూరుచేయవలసిన ఆర్థిక ప్రయోజనాలు సిట్టింగ్ లేదా విశ్రాంత న్యాయమూర్తి నేతృత్వంలో పి.ఆర్.సి. కమీషన్ ఏర్పాటు, నాలుగు విడతల డి.ఎలు, మధ్యంతర భృతి మొదలగు అంశాలను పరిగణలోకి తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యే దామచర్లను కలిసిన వారిలో కార్యదర్శి వర కుమార్, ఒంగోలు పట్టణ అధ్యక్షులు శ్రీనివాసరావు, మహిళా విభాగం చైర్మన్ ప్రసన్న, ఒంగోలు సెక్రెటరీ శ్రీనివాస యాదవ్, యేసు రత్నం, అంకబాబు, వంశీకృష్ణ, చంచారావు, హరిబాబు బాబురావు, తదితరులు పాల్గొన్నారు.

# జెసిఐ సేవలు విస్తృతం కావాలి

**ఒంగోలు ప్రజలు, యువతకు పూర్తిస్థాయిలో అందేలా చూడాలి**


**నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవంలో ఎమ్మెల్యే దామచర్ల**

ఒంగోలు, మేజర్‌న్యూస్: జేసిఐ సేవలు విస్తృతం కావాలని ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ సూచించారు. ఒంగోలు ప్రజలు, యువతకు పూర్తి స్థాయిలో అందేలా చూడాలని కోరారు. ఆదివారం నగరంలోని ఎన్‌టిఆర్ కళాక్షేత్రంలో జూనియర్ ఛాంబర్ ఒంగోలు 51వ కార్యవర్గ సమావేశం వైభవంగా జరిగింది. మాంటిస్సోరి స్కూల్ డైరెక్టర్ శబరీనాథ్ నాయర్ నూతన అధ్యక్షునిగా, కార్యదర్శిగా వీర బ్రహ్మం, జనసేవ శ్రీనివాస్, కోశాధికారిగా జేసీ మాజీ జాతీయ అధ్యక్షుడు రామకృష్ణ ప్రమాణస్వీకారం చేశారు. అతిథిగా హాజరైన ఎమ్మెల్యే దామచర్ల మాట్లాడుతూ భవిష్యత్తులో జేసిఐ సేవలు విస్తృతం కావాలని పేర్కొన్నారు. ఒంగోలు పట్టణ యువతకు నాణ్యమైన వ్యక్తి వికాస శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. అందుకు రవిప్రియ మాల్ వద్ద ఉన్న మున్సిపాలిటీకి చెందిన ట్రైనింగ్ భవనాన్ని అందుబాటులోకి తెస్తానని ప్రకటించారు. నూతన అధ్యక్షునిగా ఎన్నికైన శబరీనాథ్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి జాతీయ స్థాయి కార్పొరేట్ ట్రైనర్స్ ద్వారా అనేక శిక్షణా తరగతులు నిర్వహిస్తానని, ఒంగోలు జేసీస్‌కు జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకువస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ జాతీయ ఉపాధ్యక్షుడు బోడా కిరణ్, పూర్వ జోన్ అధ్యక్షులు రాహుల్, మాజీ మున్సిపల్ చైర్మన్ మంత్రి శ్రీనివాస్, మాంటిస్సోరి ప్రకాష్, సరస్వతి విద్యా సంస్థల అధినేత రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.




## గ్రూప్-2 విజేతలకు సత్కారం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ ఉద్యోగం సాధించామని ఏమాత్రం విశ్రమించకుండా పట్టుదలతో కృషిచేస్తే జీవితంలో అనుకున్న లక్ష్యాలు సాధించవచ్చని ఒంగోలు కమిషనర్ డాక్టర్ కోడూరి వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక శ్రీహర్షిని డిగ్రీ కళాశాలలో గ్రూప్-2 విజేతలకు తెలుగునాడు ఉపాధ్యాయ సంఘం వారి ఆధ్వర్యంలో జరిగిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రసంగించారు. జీవితంలో ఎన్నో కష్టనష్టాలు ఎదురవుతాయని వాటిని ఎదుర్కొని కష్టపడి ప్రిపేర్ అయితే అనుకున్న లక్ష్యాన్ని సాధించవచ్చని ఆయన తెలిపారు. గ్రూప్-2 విజేతలుగా నిలిచిన మోతుకూరి రవీంద్రబాబు, రావూరి సుబ్బారావు ఎంతోమంది యువతకు ఆదర్శం అని, ఎన్నో కష్టాలను ఎదుర్కొని మున్సిపల్ కమిషనర్, ఏఎస్‌ఓగా ఎంపిక అయ్యారని ఈ సందర్భంగా అభినందించారు. పిడిసిసి బ్యాంకు ఛైర్మన్ కామేపల్లి సీతారామయ్య గ్రూప్-2 విజేతలకు అభినందనలు తెలియజేశారు. శ్రీహర్షణీ విద్యాసంస్థల అధినేత గోరంట్ల రవికుమార్ మాట్లాడుతూ మోతుకూరి రవీంద్రబాబు మెమొరీ అద్భుతం అని, రావూరి సుబ్బారావు ఇద్దరూ కూడా తను చూసిన వారిలో ఉన్నతమైన జ్ఞాన సంపద కలిగిన వారిని, వారి కష్టం ఈరోజు మంచి ఉద్యోగ రూపంలో లభించిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు నాడు ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మన్నం శ్రీనివాస్‌లు మాట్లాడారు. కార్యక్రమానికి యనమల ఆంజనేయులు అధ్యక్షత వహించారు.





## గృహప్రవేశ వేడుకలో ఎమ్మెల్యే దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు నగరంలో డివిజన్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖలో పని చేస్తున్న జిల్లా అధ్యక్షులు రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ కృష్ణారావు నూతన గృహప్రవేశానికి శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయనకు శివుని ప్రతిమను అందజేశారు. ఆయన స్నేహితులు తిరుపతి బిల్డర్ పెళ్ళాకురి వెంకట్రావును కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# చీరాల వాసి అరుదైన కళ

**3.3 సెంటీమీటర్ల అతి సూక్ష్మమైన వరల్డ్‌కప్ తయారీ**


చీరాల, మేజర్‌న్యూస్: 2026 అండర్-19 క్రికెట్ ప్రపంచ కప్ పోటీల్లో చరిత్ర సృష్టించిన భారత్‌కు బాపట్ల జిల్లా చీరాలకు చెందిన స్వర్ణకారుడు నక్కా వెంకటేష్ తనదైనశైలిలో శుభాకాంక్షలు తెలిపారు. తనకున్న అరుదైన ప్రతిభతో 3.3 సెంటీమీటర్ల అతి సూక్ష్మమైన అండర్-19 క్రికెట్ వరల్డ్ కప్‌ను తయారు చేశారు. ఇంగ్లాండ్‌ను చిత్తుగా ఓడించిన భారత్ యువ క్రికెటర్లకు దీనిని అంకితం చేశారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ ఈ వరల్డ్ కప్ తయారీలో 0.500 మిల్లీగ్రాముల బంగారాన్ని, 2.950 మిల్లీగ్రాముల వెండిని ఉపయోగించి రెండు రోజులు పాటు శ్రమించి వరల్డ్ కప్ తయారు చేసినట్టు తెలిపారు. గతంలో కూడా జాతీయ జెండా, చెస్ బోర్డు, క్రికెట్ కిట్ వంటివి అనేక నమూనాలు తయారు చేయడం జరిగిందని తెలియజేశారు.



# ఉచిత మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని షాది ఖానాలో ఆదివారం ఆల్ ఇండియా హ్యూమన్ రైట్స్ ఆర్గనైజేషన్ ఈగల్ (ఐ) చైర్మన్ డాక్టర్ రఫీ ఆధ్వర్యంలో నంద్యాల విష్ణ హాస్పిటల్ సహకారంతో ఉచిత మెగా వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రధాన లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వైద్య శిబిరానికి గిద్దలూరు పట్టణంతో పాటు పరిసర గ్రామాల నుంచి కూడా ప్రజలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. దాదాపు 500 మందికి పైగా ప్రజలు శిబిరంలో పాల్గొని వైద్య సేవలు పొందారు. అనుభవజ్ఞులైన వైద్యులచే బీపీ, షుగర్, ఈసీజీ, ఎముకల సాంద్రత (బోన్ డెన్సిటీ), పీఎఫ్‌టీ, కంటి పరీక్షలు సమగ్రంగా నిర్వహించారు. వ్యాధులు గుర్తించిన వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. ప్రైవేట్ ఆసుపత్రుల్లో అధిక ఖర్చులతో ఇబ్బంది పడుతున్న పేదలు, మధ్యతరగతి ప్రజలకు ఈ ఉచిత వైద్య శిబిరం ఎంతో ఉపశమనాన్ని కలిగించిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగించాలని స్థానికులు నిర్వాహకులను కోరారు. ఈ సందర్భంగా డాక్టరు. రఫీ మాట్లాడుతూ, సమాజంలోని ప్రతి ఒక్కరికీ మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా భవిష్యత్తులో కూడా ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను మరిన్ని ప్రాంతాల్లో నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. వికాస్ ఆర్థోపెడిక్, కృష్ణ శాంతి ఎం ఎస్ ఆప్తాల్, వెంకట మనోహర్, పల్మోనాలజిస్ట్, ఖదీర్ బాషా, అక్బర్ వలి పాల్గొని శిబిరం విజయవంతంగా నిర్వహించేందుకు విశేషంగా సహకరించారు.



## మీనిశెట్టి సేవలు మరువలేనివి

ఇంకొల్లు, మేజర్‌న్యూస్: దేవాదాయ, ధర్మాదాయశాఖలో మీనిశెట్టి శ్రీనివాసరావు చేసిన సేవలు మరువలేనివని ఇంకొల్లు మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు నాయుడు హనుమంతరావు కొనియాడారు. ఇంకొల్లు గ్రూపు దేవాలయాల ఇ.ఓగా విధులు నిర్వహిస్తూ ఉద్యోగ విరమణ పొందిన కొణికి గ్రామానికి చెందిన మీనిశెట్టి శ్రీనివాసరావు ఆత్మీయ అభినందన సభ ఇంకొల్లు విష్ణాలయం ప్రాంగణంలో జరిగింది. ఈ సందర్భంగా పర్చూరు మార్కెట్ యార్డు ఛైర్మన్ గుంజి వెంకట్రావు మాట్లాడుతూ మీనిశెట్టి అందరితో మంచిగా ఉంటూ ఆత్మీయంగా పలకరిస్తూ అందరి మన్ననలు పొందారని కొనియాడారు. ఇంకొల్లు సొసైటి అధ్యక్షులు కరి శ్రీనివాసరావు మాట్లాడుతూ కొణికి గ్రామానికి చెందిన శ్రీనివాసరావు దేవాదాయశాఖలో 40 సంవత్సరాలు వివిధ గ్రూపు దేవాలయాలలో పని చేసి దేవాలయాల అభివృద్ధికి కృషి చేశారన్నారు. ఈ సందర్భంగా మీనిశెట్టి శ్రీనివాసరావును పలువురు సత్కరించారు.



## శిథిలావస్థలో ఆర్టీసీ బస్టాండ్

కారంచేడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన కారంచేడు గ్రామంలోని బస్టాండ్ పూర్తిగా శిథిలవస్తులకు చేరుకుంది. బస్టాండ్ లోన బండలు పూర్తిగా పగిలిపోయి గోడలు బీటలు భారీ ఉండడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని ప్రయాణికులు అంటున్నారు. బస్సుల కోసం ఎండకు వానకు తడుస్తూ రోడ్డుపైనే నుంచోవలసిన పరిస్థితి ఏర్పడిందని అంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి గ్రామంలోని బస్టాండ్ ను మరమ్మత్తులు చేయాలని కోరుతున్నారు.

## ఘనంగా ఆంధ్రప్రదేశ్ హేతువాద మహాసభలు




ఇంకొల్లు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ హేతువాద సంఘ 24వ ద్వైవార్షిక మహాసభలు, ఇంకొల్లు రాడికల్ హ్యూమనిస్ట్ సెంటర్ 35వ వార్షికోత్సవం, హేతువాద మానవవాద అధ్యయన తరగతులు ఇంకొల్లులో రావిపూడి వెంకటాద్రి మీటింగ్ హాల్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ హేతు వాద సంఘం 1979 జూన్ లో పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరులో ప్రారంభమై, రావిపూడి వెంకటాద్రి వ్యవపక అధ్యక్షులుగా మొదలై, నేటికీ కరణం రవీంద్రబాబు అధ్యక్షులుగా , షేక్ దరియావలి ప్రధాన కార్యదర్శి గా కొనసాగుతూ 24 వ ద్వైవార్షిక మహాసభలను నిర్వహిం చుకుందని భారత హేతువాద సంఘం ప్రధాన కార్యదర్శి మేడూరి సత్యనారాయణ వివరించారు. కేరళ, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ముంబాయి గుజరాత్ లలో హేతువాద సంఘాలు క్రియాశీలంగా ఉద్యమిస్తున్నాయి. పత్రికలను నడుపుతూ, పుస్తకాలను ప్రచురిస్తూ, అధ్యయన తరగతులను, మహాసభలను నిర్వహిస్తూ, సదస్సులను ఏర్పాటు చేశారు. మహాసభల్లో షేక్ దరియావలి, కాకి రాజశేఖర్, డాక్టర్ శ్రీకాంత్, బుద్ధ విశాల్, ఆలూరి ప్రఫుల్లచంద్ర, కరణం రవీంద్ర బాబు, నల్లమోతు రాధాకృష్ణ పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వం రాజకీయ లబ్ధి కోసమే లడ్డు వివాదం: అశోక్‌బాబు

వేమూరు, మేజర్‌న్యూస్: 2024 కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుండి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని జగన్మోహన్ రెడ్డిని ఏదో ఒక విధంగా వివాదాల్లోకి తీసుకురావాలని కూటమి నాయకులు చూస్తున్నారని వేమూరు నియోజకవర్గ ఇన్చార్జి వరికోటి అశోక్ బాబు అన్నారు. ఆయన సొంత పార్టీ కార్యాలయంలో ఆదివారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి క్రైస్తవ మతానికి మద్దతుగా ఉంటాడు కాబట్టి తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి లడ్డు వివాదాన్ని తెరపైకి తీసుకొచ్చారు అని ఆయన అన్నారు. కేంద్ర దర్యాప్తు బృందం లడ్డు ప్రసాదంలో ఎటువంటి జంతువుల కొవ్వు కలవలేదని తేల్చి చెప్పిన జరిగింది అని కూటమి నాయకులు వాదించటం ఎంతవరకు న్యాయం అని ఆయన అన్నారు. రాజకీయ లబ్ధి కోసం సాక్షాత్తు కలియుగ దైవం వెంకటేశ్వర స్వామిని వాడుకోవటం మహాపాపం అని ఆయన అన్నారు. నిజం మాట్లాడితే వైసిపి నేతలపై వారి ఇళ్లపై దాడులు చేస్తున్నారు. రాష్ట్ర పాలన గాలికి వదిలేసి వైసిపి నేతలపై ఇళ్లపై దాడులు చేయటమే లక్ష్యంగా చంద్రబాబు ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన అన్నారు. ప్రజలు తిరగబడి మీకు తగిన బుద్ధి చెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయి అని ఆయన తెలిపారు.

## ప్రతిపక్షాల గొంతు నొక్కటమే కూటమి లక్ష్యం: మెరుగు



చెరుకుపల్లి, మేజర్ న్యూస్: దేవుడు లడ్డుపై నిజాలు మాట్లాడిన వైసిపి నాయకులు ఇళ్లపై దాడులు చేసి ప్రతిపక్షాల గొంతు నొక్కుతున్నారు అని జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మేరుగ నాగార్జున అన్నారు. ఆదివారం గుళ్లపల్లి లోని డాక్టర్ ఈవూరు గణేష్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కోట్లాదిమంది విశ్వసించే తిరుపతి వెంకటేశ్వర ప్రసాదం పై ప్రజల మనసుల్లో విష బీజాలను నాటి రక్తసంనదాన్ని కూటమి ప్రభుత్వం పొందుతుందన్నారు. కూటమి పెద్దలు ఆరోపించినట్లుగా ప్రసాదంలో ఎలాంటి అవశేషాలు లేవని కేంద్ర దర్యాప్తు బృందం నివేదిక సమర్పించిన తర్వాత కూడా ఇంకా అవాకులు చవాకులు పేలుతూ అదేమైనా అడిగిన ప్రతిపక్ష నాయకుల ఇళ్లపై కార్యకర్తల తో దాడులు చేపిస్తున్నారన్నారు. ప్రభుత్వం మెడి కల్ కళాశాలపై ప్రజల తరపున పోరాటం చేస్తుంటే ఈ విషయాన్ని పక్కదారి పట్టించేం దుకు ప్రసాదం విషయాన్ని తెరపైకి తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ దిండి వెంకటరామిరెడ్డి, పార్టీ నాయకులు పులిగడ్డ శ్రీనివాసరావు, జాలాది బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

## 12న సమ్మెను జయప్రదం చేయాలి: సిఐటియు




వేటపాలెం, మేజర్‌న్యూస్ : కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం ఈ నెల 12న జరగనున్న అఖిల భారత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సీఐటీయూ వేటపాలెం మండల కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం వేటపాలెంలో ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీ యూ నాయకులు నలతోటి బాబురావు మాట్లా డుతూ, కేంద్ర బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్లకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికులు, ప్రజల హక్కులను కాలరాస్తోందని ఆరోపించారు. కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న కార్మిక చట్టాల ను రద్దు చేసి, కార్పొరేట్లకు అనుకూలమైన లేబర్ కోడ్లు తీసుకురావడం దానికి నిదర్శన మన్నారు. ఇప్పటికే కనీస వేతనాలు, చట్టబద్ధమై న సౌకర్యాలు సక్రమంగా అమలు కాని పరిస్థితుల్లో లేబర్ కోడ్లు అమలులోకి వస్తే పని గంటలు పెరిగి, కార్మికులు తమ హక్కులు కోరే అవకాశం కూడా కోల్పోతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ వేటపాలెం మండల కన్వీనర్ మచ్చా అయ్యప్పరెడ్డి, కో–కన్వీనర్ ఇండ్ల బ్రహ్మయ్య, ఎస్. రమేష్, కృపమ్మ, జ్యోతి, సుబ్బులు, జ్ఞానయ్య, ఏసుబాబు, నరసింహ తదితరులు పాల్గొన్నారు.



## తబిత మృతదేహానికి కృష్ణకిషోర్‌రెడ్డి నివాళి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: మండలంలోని నరవ గ్రామంలో ఎస్సీ పాలెంలో నివాసం ఉంటున్న తండ్రి దుగ్గేపోగు రాజు తల్లి రిప్తా కుమార్తె అయిన దుగ్గేపోగు తబితా (12) ఆటో తగిలి ప్రమాదవశాత్తు మరణించిన విషయం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల క్రిష్ణ కిశోర్ రెడ్డి వారి గ్రామం వద్దకు వెళ్లి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కళ్ల ముందు అల్లారు ముద్దుగా పెంచుకున్న పాప మరణించడం ఎంతో దురదృష్టం, బాధాకరం అని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి సానుభూతి తెలిపారు. వీరితో పాటు కంచెం రెడ్డి రాజ గోపాల్ రెడ్డి, ఈదుల జయరాం రెడ్డి, దామిరెడ్డి నర్సిరెడ్డి, వైజా జయప్రకాష్ రెడ్డి, ఈదుల శ్రీనివాస్ రెడ్డి, ఆటో రమణా రెడ్డి తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.



## 41వ ఉరుసు మహోత్సవంలో కృష్ణ కిశోర్

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని కొంగలవీడు ప్రాంతంలో హజరత్ ఖాజా నాయబ్ రసూల్ స్వాముల, కాలేషా స్వాముల వారి, మస్తాన్ కాలేశా స్వాముల వారి 41వ ఉరుసు మహోత్సవం సందర్భంగా దర్గా కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు తెలుగుదేశం పార్టీ నాయకులు ముత్తుముల క్రిష్ణ కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొనీ స్వాముల వారికి 'చద్దర్' సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించి స్వామి వారి ఆశీర్వాదం పొందారు. అనంతరం దర్గా కమిటీ సభ్యులు క్రిష్ణ కిశోర్ రెడ్డికి శాలువా పూల మాలతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా పార్లమెంట్ ట్రెజరర్ అశీబవరం శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు షహన్ షావలి, బిల్లా రమేష్, వేములపాటి చంటి, తురిమెళ్ల సురేష్ , బయనపల్లి దూదేకుల కాసిం షా, ఎలిశెట్టి వెంకటప్ప, వేములపాటి చెన్నయ్య, మహబూబ్ బాషా(ఎస్.కె), షైక్ ఖాదర్ బాషా, తదితర పట్టణ నాయకులు ఉరుసు మహోత్సవంలో పాల్గొన్నారు.

# 12న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఉపాధి హామీ చట్టాన్ని రక్షించుకోవడం కోసం ఈ నెల 12న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఐద్వా మండల కార్యదర్శి ఎన్.మాలతి కోరారు. మండల కేంద్రంలోని సంతనూతలపాడు శాంతినగర్‌లో సమ్మెను జయప్రదం చేయాలని ఆదివారం కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా మండల కార్యదర్శి ఎన్ మాలతి మాట్లాడుతూ ఉపాధి హామీ పాత చట్టాన్ని పునరుద్ధించాలని, కొత్త చట్టాన్ని రద్దు చేయాలని ఆమె డిమాండ్ చేసారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్లను తీసుకొచ్చారన్నారు. ఈ లేబర్ కోడ్లను అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం వ్యతిరేకిస్తున్నదని అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నాయకులు టీ.మౌనిక, శోభారాణి, శాంతినగర్ కాలనీవాసులు పాల్గొన్నారు.




## పరీక్షల సమయంలో విద్యార్థులు కీలకంగా వ్యవహరించాలి

బాపట్ల, మేజర్‌న్యూస్: త్వరలో జరగబోయే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల విషయంలో విద్యార్థులు చాలా కీలకంగా వ్యవహరించాలని మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ ప్రసన్నకుమారి సూచించారు. బాపట్ల ఎన్నారై జూనియర్ కళాశాలలో స్టూడెంట్స్ ఇంటలెక్చువల్ ఫోరం సహకారంతో ఏర్పాటు చేసిన ఈ తరంలో మేము ప్రత్యేకం విద్యార్థుల మోటివేషన్ కార్యక్రమంలో ఆదివారం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎటువంటి మానసిక ఒత్తిడి కి గురికాకుండా మంచి ప్రణాళికతో పరీక్షలకు సిద్ధం కావాలని, అందుకోసం మంచి ఆహారపు అలవాట్లను ఆరోగ్య సూత్రాలను పాటించి శారీరక గృత్వాన్ని పెంపొందించుకోవాలని, సమయపాలనతో ఉపాధ్యాయులు ఇచ్చే శిక్షణను ఏకాగ్రతతో స్వీకరించి ఉన్నతమైన ఫలితాలకోసం శ్రద్ధతో కృషి చేయాలని, తల్లిదండ్రుల ఆశయాలకు, గురువుల ఆకాంక్షలకు అనుగుణంగా ప్రవర్తన ఉండాలని హితవు పలికారు. అనంతరం ప్రముఖ అబ్జర్వేషనల్ సైకాలజిస్ట్ పిన్నిబోయిన శ్రీమన్నారాయణ చే విద్యార్థుల కోసం రూపొందించబడి భారత ప్రభుత్వ కాపీరైట్స్ డిపార్ట్మెంట్ నుండి పేటెంట్ పొందిన ఈ తరంలో మేము ప్రత్యేకం ప్రతిజ్ఞ ప్రతులను విద్యార్థులకు బహుకరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్. ఎస్. ఎన్. వి. ప్రసాద్, వైస్ ప్రిన్సిపాల్ డి. వెంకటేశ్వర్లు, ఎ. జి. ఎం. కృష్ణారావు, ఎ వో . వై . నాగరాజు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



## నారాయణస్వామి ఆశీర్వాదంలో ఈఓ నరసింహబాబు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ఆదివారం ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణస్వామి దేవస్థానంలో కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజ నరసింహబాబు మహాశివరాత్రి ఉత్సవాల ప్రారంభం సందర్భంగా ప్రత్యేక పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా దేవస్థానం అర్చకులు యం. ప్రసాదుశర్మ ఇఓను ప్రత్యేకంగా ఆశీర్వదించారు. ఈ సందర్భంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా జరుగుతున్న వాహన సేవలు ఇతర పూజల్లో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఇఓ తెలిపారు.



## గ్రామ స్థాయి నుంచే పార్టీ పటిష్టతకు అడుగులు

సూర్యప్రతినిధి, మార్కాపురం

2024 సార్వత్రిక ఎన్నికల్లో ఓటమి చెందినా ప్రజా క్షేత్రంలో ప్రజల కోసం,వైఎస్సార్ కార్యకర్తల కోసం పూర్తి సమయాన్ని కేటాయిస్తున్న పార్టీ ఇంచార్జి,మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు మరో అడుగు ముందుకేశారు. కూటమి ప్రభుత్వ వరుస వైఫల్యాల నేపథ్యంలో ప్రజా ఉద్యమాన్ని కొనసాగిస్తూనే, గ్రామస్థాయిలో వైఎస్సార్ సీపీ పార్టీని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా చేసుకున్నారు. మార్కాపురం నియోజకవర్గంలో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వార్డు కమిటీల నియామక కార్యక్రమంలో భాగంగా మార్కాపురం పట్టణంలోని 22, 23, 24, 25, 28వ బ్లాక్‌ల నందు ఆదివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణులతో సమావేశం నిర్వహించి,గ్రామస్థాయిలో పార్టీని మరింత బలంగా నిలబెట్టే విధంగా స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. పార్టీ బలోపేతంలో ప్రతి కార్యకర్త పాత్ర అత్యంత కీలకమని,గ్రామస్థాయి నుంచి ప్రజలతో బల మైన అనుబంధం పెంచుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. అదేవి ధంగా 22, 23, 24, 25, 28వ వార్డులకు సంబంధించిన కొత్త వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీలను ప్రకటించారు. పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేస్తూ భవిష్యత్తు పోరాటాలకు సిద్ధంగా ఉండాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య ఆర్థిక సాయం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా భట్టిప్రోలు మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన పలువురు అనారోగ్యంతో బాధపడుతున్న లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందింది. ప్రైవేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన బాధితుల వైద్య ఖర్చులకు సంబంధించిన బిల్లులను వేమూరు నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు గారి రిఫరెన్స్ లెటర్ ద్వారా సీఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించగా,వాటిని పరిశీలించిన అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి చెక్కుల రూపంలో ఆర్థిక సహాయం మంజూరు చేయబడింది.ఈ చెక్కులను మండల కేంద్రమైన భట్టిప్రోలు లోని వ్యవసాయ మార్కెట్ యార్డు నందు ఆదివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆనందబాబు అందించారు.గ్రామాల వారీగా భట్టిప్రోలు గ్రామానికి చెందిన పట్యాల రత్నకుమారికి రూ 13,084లు,పప్పల ప్రసన్నారానికి రూ 20, 901లు,కట్ట పాలు ప్రభాకర్ కు రూ 2500 లు,కొటూరు శాంత కుమార్ రూ 21495 లు,గోరిగపూడి గ్రామానికి చెందిన బుర్ర చిన పాములు కు రూ 23,400లు,వరికూటి కృష్ణ కుమారికి రూ 24,084లు,పెదపులివర్రు గ్రామానికి చెందిన ముత్తిరెడ్డి అప్పారావుకు రూ 56,908లు, వాకా వెంకటేశ్వరమ్మ కు రూ 32,028లు, వెల్లటూరు గ్రామానికి చెందిన గుడిపల్లి లక్ష్మణ కుమార్ కు రూ 43,795లు,వాకా శ్రీనివాసరావుకు రూ 63,287లు,మోపిదేవి వీరరాఘవలుకు రూ 30,975లు,పెద్దలంక గ్రామానికి చెందిన బుర్ర నాగరాజి కి రూ 44,825లు,కారుమూరు భీమయ్యకు రూ 20, 000లు,ఐలవరం గ్రామానికి చెందిన ఈడే నాగలక్ష్మి కి రూ 16,200లు,మాచర్ల మల్లేశ్వరి కి రూ 60,708లు,ఈడే వెంకటేశ్వరరావుకు రూ 41,795లు, సూరేపల్లి కి చెందిన ఒంపు గాని హరిబాబు కు రూ 20,901లు, పసుపులేటి నాగలక్ష్మి కి రూ 25,655 లు,ఈ సందర్భంగా మొత్తం19 మంది లబ్ధిదారులకు రూ 6 లక్షల 50 వేలు మంజూరైన మొత్తాన్ని లబ్ధిదారులకు మరియు వారి కుటుంబ సభ్యులకు చెక్కుల రూపంలో మాజీ మంత్రి, వేమూరు శాసన సభ్యులు ఆనంద బాబు స్వయంగా ఆదివారం అందించారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూను గుంట్ల సాయిబాబా,వేమూరు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గొట్టిపాటి జయ వెంకట పూర్ణ కుమారి, భట్టిప్రోలు పిఏసిఎస్ చైర్మన్ పరుచూరి రమేష్,నాయకులు వి శేషు బాబు,మో టూరు పుణ్య శ్రీనివాసరావు,వేములపల్లి జగన్నాథ రావు పలువురు పార్టీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

# తిరుమల లడ్డు అసత్య ప్రచారంపై బిజెపి స్పందించాలి: మాజీ ఎమ్మెల్యే కోన




బాపట్ల, మేజర్‌న్యూస్: సాక్షాత్తు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి లడ్డులో జంతు కొవ్వు కలిసిందని కోట్లాదిమంది భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా తప్పుడు ప్రచారం చేస్తున్న చంద్రబాబు లోకేష్ పవన్ కళ్యాణ్ ల బిజెపి ప్రభుత్వం స్పందించాలని బాపట్ల మాజీ శాసనసభ్యులు,ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ ఉపసభాపతి తెలిపారు.ఆదివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రఘుపతి మాట్లాడుతూ భక్తులందరూ వారి కాళ్లకున్న చెప్పులు తీసి శ్రీవారి లడ్డును భక్తితో కళ్లకు అద్దుకుని తినే లడ్డులో బాత్రూంలు శుభ్రంచేసే యాసిడ్స్ వాడారని నీచపు మాటలు మాట్లాడుతున్నా చంద్రబాబు నాయుడుని ఆ భగవంతుడు క్షమించారని అన్నారు.ఒక పక్క చంద్రబాబు హిందువులుగా పుట్టినవారు విడాకులు తీసుకోరని పవన్ కళ్యాణ్ ని పక్కన పెట్టుకుని ఆయన్ని ఉద్దేశించి మాట్లాడతారు. జగనన్న కులం చూడకుండా మతం చూడకుండా పార్టీ చూడకుండా ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తే చంద్రబాబు మాత్రం సూపర్ సిక్స్ సూపర్ సెవెన్ పథకాలు అమలు చేయలేక డైవర్షన్ పొలిటిక్స్ చేస్తూ తన రాజకీయ స్వార్థం కోసం శ్రీవారి లడ్డును అడ్డుపెట్టుకున్నారని చంద్రబాబు కి వెంకటేశ్వర స్వామి వారే తగిన బుద్ధి చెబుతారని రఘుపతి అన్నారు.బీజేపీ ప్రభుత్వం వెంటనే స్పందించి చంద్రబాబు అబద్ధపు ప్రచారం చేస్తూ వేసిన ఫ్లెక్సీలను తీయించి శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీసేలా మాట్లాడుతున్న చంద్రబాబు లోకేశ్ పవన్ లపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.లడ్డు ప్రస్తావనని రాజకీయం చేస్తూ అంబటి రాంబాబు, జోగి రమేష్, ఇలా అక్రమ కేసులు పెట్టి జైలు పాలు చేస్తున్నారని మండిపడ్డారు. ఈ సమావేశంలో వైయస్సార్సీపి పార్టీ పట్టణ అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు, రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి, మల్యాద్రి, వైయస్సార్సీపి ముఖ్య నాయకులు మండల నాయకులు పాల్గొన్నారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే సహించేది లేదు: ఎస్పీ





సూర్యప్రతినిధి, బాపట్ల

జిల్లాలో శాంతి భద్రతల విఘాతం కలిగించే అవకాశం ఉన్న సత్ప్రవర్తనతో మెలగని రౌడీ షీటర్లు, చెడు నడత కలిగిన వ్యక్తుల పై పిడి చట్టం ప్రయోగించాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశించారు. ఆదివారం జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయ సమావేశ హాలు నందు జిల్లా పోలీస్ అధికారులతో నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. మహిళా సంబంధిత నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్ కేసులు, హత్య నేరాలు, దొంగతనాలు, దోపిడీలు, రోడ్డు ప్రమాదాలు, నేరాలకు పాల్పడిన వారికి న్యాయస్థానాలలో విధించబడిన శిక్షలు, డ్రోన్ సర్వైలెన్స్, స్మార్ట్ పోలీసింగ్ యాప్‌ల వినియోగం తదితర విషయాలపై జిల్లా ఎస్పీ గారు సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. విచారణ దశలో ఉన్న కేసుల దర్యాప్తు నిర్వహించిన తీరును ఆరా తీశారు. కేసుల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని నిర్దిష్ట గడువులోగా దర్యాప్తు పూర్తి చేసి న్యాయస్థానాలలో చార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. మహిళా సంబంధిత నేరాలు, గ్రేవ్ కేసులు, దొంగతనాలు, ఇతర నేరాలు జరగకుండా ముందస్తుగా పటిష్ట చర్యలు చేపట్టాలన్నారు. నేరానికి పాల్పడిన ముద్దాయిలను తగిన సాక్ష్యాధారాలతో అరెస్ట్ చేసి సంబంధిత న్యాయస్థానాలలో హాజరు పరచి, సమగ్రంగా దర్యాప్తు నిర్వహించి న్యాయస్థానాలలో చార్జ్ షీట్ దాఖలు చేయాలన్నారు. కోర్టులో కేసు ట్రయల్‌ను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ సాక్షులకు సరైన రీతిలో సాక్ష్యం చెప్పే విధంగా తర్ఫీదు ఇచ్చి, నిందితులపై మోపబడిన నేరాన్ని తగిన సాక్ష్యాధారాలతో నిరూపించి జైలు శిక్ష పడే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మిస్సింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. దర్యాప్తులో అలసత్వం వహిస్తే సాక్ష్యాధారాలు కనుమరుగయ్యే అవకాశం ఉందన్నారు. తీవ్రమైన నేరాలకు పాల్పడిన ముద్దాయిల పై మోపబడిన నేరాన్ని తగిన సాక్ష్యాధారాలతో నిరూపించవలసిన బాధ్యత సంబంధిత పోలీస్ అధికారులపై ఉంటుందన్నారు. పోలీస్ అధికారుల పర్యవేక్షణ లోపం వల్ల కోర్టులలో కేసులు వీగిపోతే సంబంధిత పోలీస్ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రౌడీ షీటర్లు, చెడు నడత కలిగిన వ్యక్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచవలసిన బాధ్యత సంబంధిత స్టేషన్ పోలీస్ అధికారులపై ఉంటుందన్నారు. తరచుగా నేరాలకు పాల్పడే వారిని గుర్తించి బైండోవర్ చేయాలన్నారు. మళ్లీ నేరాలకు పాల్పడితే బైండోవర్ నిబంధనల ప్రకారం వారి నుండి అపరాధ రుసుము రాబట్టాలన్నారు.ఈ కార్యక్రమంలో రేపల్లె, చీరాల, బాపట్ల డీఎస్పీలు ఏ. శ్రీనివాసరావు, ఎం.డి.మోయిన్, పి.జగదీష్ నాయక్, జిల్లాలోని సీఐలు, ఎస్సైలు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నిజాంపట్నం, మేజర్‌న్యూస్: పార్టీ కోసం కష్టపడి పని చేసిన నాయకులను, కార్యకర్తలను వైయస్సార్సీపి పార్టీ ఎల్లప్పుడు అండగా నిలుస్తుంది వైయస్సార్సీపి బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి పిట నాగమోహన్ కృష్ణ అన్నారు ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి నిజాంపట్నం మండల పార్టీ ఉపాధ్యక్షుడు వల్లభనేని వెంకటేశ్వరరావు ఇటీవల మండలంలోని హారేస్ పేట తన స్వగృహంలో గుండెపోటుతో మృతి చెందాడు. ఆదివారం ఆయన పెద్దకర్మ కార్యక్రమంలో నాగ మోహన్ కృష్ణ పాల్గొని వెంకటేశ్వరరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతేకాక పిట పోతురాజు మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మృతిని కుటుంబానికి 10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. నివాళులర్పించిన వారిలో వైయస్సార్సీపి రాష్ట్ర కార్యదర్శి యార్లగడ్డ మదన్ మోహన్, నిజాంపట్నం మండల వైఎస్ఆర్సిపి మండల పార్టీ అధ్యక్షుడు యార్లగడ్డ రాంబాబు, రత్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

# మోడీ, ట్రంప్ దిష్టిబొమ్మల దగ్ధం



పంగులూరు, మేజర్‌న్యూస్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్, భారతదేశ ప్రధాని నరేంద్ర మోడీ విధానాలు కారణంగా భారతదేశానికి వినాశకర పరిస్థితులు వస్తున్నాయని, భవిష్యత్తులో అనేక ఇబ్బందులకు దేశ ప్రజలు గురయ్యే ప్రమాదం ఉందని సిపిఎం సీనియర్ నాయకులు నాగబోయిన రంగారావు అన్నారు. పంగులూరు సెంటర్లో ఆదివారం సాయంత్రం రైతు సంఘం ఆధ్వర్యంలో మోడీ, ట్రంప్ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా రంగారావు మాట్లాడుతూ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ విధానాలను మన ప్రధాని మోడీ తూచా తప్పకుండా అమలు చేస్తున్నాడని, ఈ విధానాలు భావి భారత ప్రజలకు అత్యంత ప్రమాదంగా మారనున్నాయన్నారు. రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 12వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెలో ప్రజలంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు రాయిని వినోద్ బాబు, గుడిపాటి మల్లారెడ్డి, తలపనేని సుబ్బారావు, మానశీ హరిబాబు, తానికొండ సుధాకర్, ఇంటూరి శ్రీనివాసరావు, పోతుగంటి ఇమాం సాహెబ్, బాచిన సుబ్బారావుపాల్గొన్నారు.



## అక్షయ్‌కుమార్ కుటుంబానికి శాలివాహన సంక్షేమ సంఘం అండ

కనిగిరి, మేజర్‌న్యూస్: విద్యుత్ ప్రమాదానికి గురై రెండు చేతులు కోల్పోయిన అక్షయ్‌కుమార్ ఉదంతం అత్యంత బాధాకరమని, ఆ కుటుంబానికి శాలివాహన సంఘం అండగా ఉంటుందని రాష్ట్ర శాలివాహన సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ పారేళ్ళ బసవేశ్వర్‌రావు పేర్కొన్నారు.కనిగిరి పట్టణంలో విద్యుత్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి రెండు చేతులు కోల్పోయిన బాలుడు అక్షయ్ కుమార్ వారి ఇంటి వద్దకు వెళ్లి తల్లిదండ్రులను కలసి పరామర్శించి వారి పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. తక్షణ వైద్య ఖర్చుల నిమిత్తం రూ.31,500లు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అక్షయ్ కుమార్ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం ఆ కుటుంబాన్ని అన్ని విధాలా ఆదుకోవాలని, మెరుగైన వైద్యం అందించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు ఇందుర్తి శివన్నారాయణ, మార్కాపురం జిల్లా నాయకులు తిరుపతయ్య, శాలివాహన సంక్షేమ సంఘం కనిగిరి నాయకులు కొర్రపాటి ఓబులేసు, పట్నం నరసింహ, గొట్టం అంజి కుమార్, మాలపాటి సంజీవయ్య, ఎర్రయ్య,మరియు కనిగిరి నియోజకవర్గం బీసీ సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి ఈర్ల విజయ రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## భక్తుల కొంగు బంగారం శ్రీలక్ష్మీ అమ్మవారు



దర్శి, మేజర్‌న్యూస్: అమ్మవారిని కొలిచే భక్తుల కొంగు బంగారం శ్రీ నిదానంపాటి శ్రీ లక్ష్మీ అమ్మవారిని భక్తుల ప్రగాఢ నమ్మకం. శ్రీ లక్ష్మీ అమ్మవారికి భక్తులు విశేషా అలంకరణ చేశారు. శ్రీ నిదానంపాటి లక్ష్మీ అమ్మవారికి భక్తులు వివిధ రకాల పూలతో శోభాయమానంగా అలంకరింప చేశారు. గర్భగుడితో పాటు దేవాలయాన్ని పూలమాలతో అలంకరింపచేశారు. దర్శికి చెందిన అమ్మవారి భక్తుడు కట్టే కోట హరీష్ ప్రతివా ఆదివారం వివిధ రకాల పూలతో దేవాలయాన్ని అలంకరబ్బ చేస్తుంటాడు. ఇటీవల జరిగిన అమ్మవారి అన్నదాన కార్యక్రమానికి హరీష్ భారీ విరాళాన్ని దేవాలయ అధికారులకు అందజేశారు.

## ఉగ్ర జన్మదిన సందర్భంగా చలివేంద్రం ప్రారంభం



వెల్లిగండ్ల, మేజర్‌న్యూస్: జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కనిగిరి శాసన సభ్యులు డా.ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి జన్మదిన సందర్భంగా వెలిగండ్ల మండలంలోని పి.ఎన్.వరంలో వెన్న వెంకటేశ్వర్లు రెడ్డి సౌజన్యంతో రాబోయే వేసవికాలం దృష్టితో చలివేంద్రాన్ని మండల తెలుగుదేశం అధ్యక్షులు కేలం ఇంద్ర భూపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు బొబ్బా రమణా రెడ్డి, చోడవరం మాజీ సర్పంచ్ సానా జయపాల్ రెడ్డి పి.ఎన్.వరం గ్రామ పార్టీ అధ్యక్షులు గాజుల వెంకటేశ్వర్లు, పి.రాళ్లపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు కొంతం బాల సుబ్బారెడ్డి, ఇశ్రాయేలు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా శ్రీ లక్ష్మీ సుదర్శన హోమం



ఒంగోలు కల్చరల్, మేజర్‌న్యూస్: నగరంలోని కేశవ స్వామి పేటలోని ప్రసన్న చెన్నకేశవస్వామి దేవస్థానములో భక్తి శ్రద్ధలతో లక్ష్మీ సుదర్శన హోమం ఘనంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం దేవస్థాన కార్యనిర్వాహణాధికారి రావెళ్ళ శివశంకర్, కాశీవిశ్వేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ తూము సుబ్బారావు, మాజీ ధర్మకర్త పాలపర్తి లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో లక్ష్మీ సుదర్శన హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరమ్మ, గాయత్రి, రాధ, శ్రీదేవి, జయ, కృష్ణవేణి, స్థానిక భక్తులు, దేవస్థానం సిబ్బంది పాల్గొన్నారు.

# దానిమ్మ సాగులో ఆధునిక పద్ధతులపై క్షేత్రస్థాయి సందర్శన

– ఉద్యానశాఖ అధికారి ఎం.రవి వెంకన్నబాబు –



దర్శి, మేజర్‌న్యూస్: రైతుల ఆదాయాన్ని పెంపొందించేందుకు దానిమ్మ పంట సాగులో ఆధునిక పద్ధతులు తెగుళ్ళ నియంత్రణ ఎరువుల వినియోగం వంటి అంశాలపై మూడు రోజుల క్షేత్రస్థాయి సందర్శన కొరకు ప్రకాశం జిల్లా ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో అనంతపురంలోని వైయస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం ఉద్యాన పరిశోధన స్థానం నందు వర్షాధార పంటలైన దానిమ్మ,చింతపంట, నేరేడు, సీతాఫలం, అవకాడో పంటలకు సాగు పద్ధతులపై, కృషి విజ్ఞాన కేంద్రం కళ్యాణదుర్గం, వ్యవసాయ పరిశోధన స్థానాల్లో శాస్త్రవేత్తలతో, రైతులతో ఉద్యాన క్షేత్రస్థాయి యాత్రలో రైతు అనేక విషయాలు తెలుసుకున్నారని దర్శి ఉద్యానవన శాఖ అధికారి ఎం.రవి వెంకన్న బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దానిమ్మ పంటలు ఎదురయ్యే సమస్యలు, వ్యాధులు, దిగుబడి పెంచేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు ప్రత్యక్షంగా చర్చించారు. ఈ క్షేత్రస్థాయి సందర్శన కార్యక్రమంలో కొత్తపట్నం ఉద్యాన శాఖ ఎక్సటెన్షన్ అధికారి యు.వంశీకృష్ణ, దర్శి, కురిచేడు, ముండ్లమూరు, తాళ్లూరు, మండలం నుండి దానిమ్మ పంటలు సాగు చేస్తున్న రైతులు, ఈ క్షేత్రస్థాయి సందర్శనలో పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో 'చదవడం మాకిష్టం'



ఒంగోలు కల్చరల్, మేజర్‌న్యూస్: జిల్లా కేంద్ర గ్రంథాలయం ఒంగోలులో ఆదివారం ఉదయం ఇంచార్జి డిప్యూటీ లైబ్రేరియన్ సంపూర్ణ కాళహస్తి ఆధ్వర్యంలో చదవడం మా కిష్టం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు పుస్తక సమీక్ష ఐదు గంటలు పుస్తకం కార్యక్రమాన్ని నిర్వహించిన అనంతరం కంప్యూటర్ క్లాస్, డ్రాయింగ్, క్లాస్,ఇండోర్ గేమ్స్ జరిపించారు. ప్రతి ఆదివారం సెలవు రోజు ప్రోగ్రాంకు గ్రంథాలయం చైర్మన్ సుచిత్ర వీరయ్య చౌదరి, స్వాతి, ప్రసాద్ మాస్టర్, ఉపాధ్యాయుడు కోటేశ్వరరావు, కూచిపూడి డాన్స్ టీచర్ శ్వేత చదువు గ్రంథాలయం ప్రాధాన్యత గురించి విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. ఇండోర్ గేమ్‌లో గెలుపొందిన విజేతలకు చిరు బహుమతులు అందజేసి వారిని అభినందించారు. ఈ కార్యక్రమానికి చిన్నారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## జగన్‌ను కలిసిన మితికేల



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: వైసీపీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డిని మండలంలోని డిజిపేట పంచాయతీకి చెందిన వైసీపీ చెన్నై ఐటి వింగ్ కన్వీనర్ మితికేల వరుణ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిశారు. చెన్నైలో ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సందర్భంగా విమానాశ్రయంలో జగన్మోహనరెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి వైసిపి అభివృద్ధికి చేస్తున్న కృషి అదేవిధంగా పార్టీ కార్యక్రమాల నిర్వాహణను వివరించారు. ఈ సందర్భంగా వైసిపి క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడానికి మరింత కృషిచేయాలని జగన్ యువనేత మితికేల వరుణ్ కుమార్‌ను అభినందించారు.

# స్త్రీ స్వశక్తితో ఎదగాలి

బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపుల పార్టీ రహిత మహిళా సదస్సులో వక్తలు పిలుపు



ఒంగోలు, మేజర్‌న్యూస్: చదువుతోనే మహిళా సాధికారత సాధ్యమని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ఆదివారం నగరంలోని కాపు కళ్యాణంలో అవిశనేని వెంగన్న ఆధ్వర్యంలో జరిగిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, కాపుల పార్టీ రహిత మహిళా సదస్సులో జనసేన ముఖ్య నేతలు, మేధావులు, మహిళా నేతలు పాల్గొని ప్రసంగించారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి కీర్తన మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో స్త్రీ స్వశక్తితో ఎదగాలన్నారు. అలా జరగాలంటే కేవలం చదువు ద్వారానే సాధ్యపడు తోందన్నారు. మహిళలు అన్నీ రంగాల్లో ముందు న్నప్పుడే సమాజం, దేశం ప్రగతి పథంలో నడు స్తోందని పిలుపునిచ్చారు. అనంతరం పలువురు కార్యక్రమాన్ని ఉద్దేశించి వారి ప్రసంగాలను కొనసాగించారు. ఈ కార్యక్రమంలో జనసేన రాష్ట్ర నాయకులు చందు సాంబశివరావు, న్యాయవాది ఎం. గార్గేయి, ఏఎంసి మాజీ చైర్మన్ అయినబత్తిన ఘనశ్యాం, పేస్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్, జనసేన నాయకులు అనుపమానాయుడు, మాజీ సర్పంచ్ ఆర్. అంకారావు, రాఘవ, మైనార్టీ నాయకురాలు రజియా బేగం, శ్రావణి వెంకటేశ్వర్లుపాల్గొన్నారు.

# ఉత్సాహంగా మూడో రోజు క్విస్ ఫెస్ట్

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో క్విస్ ఫెస్ట్ – 2026 ఘనంగా సాగుతోంది. నాలుగు రోజుల ఫెస్ట్‌లో మూడో రోజు కూడా ఎంతో ఉత్సాహంగా సాగిందని క్విస్ విద్యాసంస్థ అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, వైస్ చైర్మన్ డాక్టర్ నిడమానూరి గాయత్రి దేవి తెలియజేశారు. మూడో రోజు అదే జోష్‌తో విద్యార్థులు ఆడిపాడారు. స్టూడెంట్స్ నృత్యాలు అందరినీ ఎంతగానో అలరించాయి. మరోవైపు టెక్ ఎక్స్ పో, ప్రాజెక్ట్ ఎక్స్ పోకి సైతం భారీ స్పందన లభించింది. ప్రాజెక్ట్‌లను సందర్శించేందుకు విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. మూడో రోజు ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా సాయంత్రం మ్యూజికల్ నైట్ నిర్వహించారు. ప్రముఖ సింగర్ రమ్య బెహర, బ్యాండ్ కన్సార్ట్ వారితో కలిసి సందడి చేశారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా జరిగింది. కళాశాల ప్రాంగణంలోని రామానుజన్ సెమినార్ హాల్ లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

